Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 12 వెల: 6.50



ANDHRA PRADESH
India's Sunrise State

30th CII PARTNERSHIP SUMMIT 2025
TECHNOLOGY, TRUST AND TRADE:
NAVIGATING THE NEW GEOECONOMIC ORDER
14th–15th Nov, 2025 | Visakhapatnam






Issued by : Director, Information & Public Relations Dept., Andhra Pradesh.


## Companies driven by speed *Choose AP.*

### ANDHRA PRADESH GOVERNMENT
### WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

India's biggest global business summit is back!
And it is bolder than ever.

Scan for
More Details



For Registration, Visit www.partnershipsummit.com | For Queries, Contact partnership.summit@cii.in




గురువారం విశాఖలో సిఐఐ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన దృశ్యం

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే

>> సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భాగంగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్**

మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్‌లో ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూపవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60వేల కోట్ల విలువైన నాలుగు ఎంఒయులు కుదుర్చుకుంది. గతంలోనే రూ.22వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూపవర్ మొత్తంగా రూ.82000కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్టు, 300కెటిపిఎ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5గిగావాట్ల విండ్ సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఒయుల ద్వారా 10వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూపవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8గిగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఇందులో 1.8గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తోంది.

# మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

>> అవగాహనలోనే లభించింది. వీటితో ఎకోస్పోర్ట్ వాహనం డిఎల్10 సిక 0458 రిజిస్ట్రేషన్‌తో ఉంది. హర్యానాలోనే ఈ కారుకూడా లభించింది. వీటిని పేలుడు సామగ్రి రవాణాకోసం వినియోగించారని అంచనా. ఇప్పటికే డిజైర్‌ను రికవరీచేశారు. అలాగే కారులో ఉన్న అస్సాల్ట్ రైఫిల్, పేలుడు సామగ్రినికూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ పేలుడులో ఇప్పటివరకూ 13 మందిక్షతగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఐ20ని ఉపయోగించి కారును పేల్చారు. ఆత్మాహుతిదాడులు ఉమర్ మహ్మద్ ఘాతుకమేనని ఆతడి డిఎన్ఎ శాంపిల్స్ సరిపోయినట్లు పోలీసులుతెలిపారు. బదార్‌పూర్ సరిహద్దునుంచి ఐ20 ఢిల్లీలోకి ప్రవేశించి కొన్ని గంటలపాటు చక్కర్లు కొట్టింది. లాల్‌కిలా పార్కింగ్‌ప్రాంతంలో పేల్చారని నిర్ధారించారు. అయితే ముందు దీపావళి రోజు అనుకున్నారు. కానీ శెలవు కావడంతో వాయిదావేశారు. మొత్తంగా మూడు వేల కిలోల పేలుడు సామగ్రితో వీరంతా కార్లను సిద్ధంచేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. వీటన్నింటిని అల్‌ఫలా ఆసుపత్రిలోను, జమ్ము కాశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలోను భద్రపరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ఉగ్రసెల్ మొత్తం పాకిస్తాన్‌కేంద్రంగా ఉన్న జైషే మహ్మద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. మరో సంచలన విషయం ఏంటంటే ఈసారి ఉన్నత విద్యావంతులు ఉగ్రవాదులుగా మారారు. వీరంతా వృత్తినిపుణులు, వైద్యులుకావడం గమనార్హం. జమ్ముకాశ్మీర్‌లోని నౌగామ్‌లో జైష్ సంస్థను ప్రశంసిస్తూ పోస్టర్లు కూడా అతికించిన వాటితో వీరి ప్రమేయం ఉంది.

# సమ్మిట్‌కు అంతా రెడీ

>> రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది శుక్రవారం ఉ.8.30 గం.ల నుండి ఉ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొంటున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య ఐమను పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకోపన్యాసం చేయనున్నారు. ఇంకా ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొంటున్నారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లీనరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాళ్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 15వతేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాళ్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గం.ల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. అదే విధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది.

**పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు విస్తృత ఏర్పాట్లు**

కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో సభావేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మిగతా ప్లీనరీ హాళ్ళ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సభావేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే క్రమంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్ప్లే చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు, పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది. అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సిఐఐ సమ్మిట్ పై విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాల (ఎంఒయు).. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఒయులు, ఐటిఈ అండ్ సి 3, ఆహారశుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సీఆర్డిఏ 8 ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగింది.

# రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

**కుప్పం, నవంబరు13 ప్రభాతవార్త:** పంట పొలాల వద్ద నిద్రిస్తున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం కూర్మానిపల్లి పంచాయతీ మల్లకుంట ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..గ్రామానికి చెందిన కిట్టప్ప బుధవారం రాత్రి గ్రామ సమీప ంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి అక్కడే నిద్రించాడు. అయితే తమిళనాడు నుంచి వచ్చిన ఓ ఒంటరి ఏనుగు పొలాల వద్ద నిద్రిస్తున్న కిట్టప్పపై ఒక్కసారిగా దాడి చేయడంతో కిట్టప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఒ శ్రీనివాసులు, పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ అందజేశారు. మరోమారు ఇంకో ఐదు లక్షల సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పేర్కొన్నారు. కాగా ఒంటరి ఏనుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో తిష్ట వేసినట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశ ంకర్ తెలిపారు. ట్రాకర్లతో ఏనుగు జాడ కనుగొంటున్నామని శుక్రవారం డ్రోన్ సాయంతో అటవీ ప్రాంతాన్ని పరిశీలించి ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేలా చర్యలు చేపడతామని చెప్పారు.



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఈస్టన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

# ఉత్తమ టూరిజం కేంద్రంగా విశాఖ అభివృద్ధి

## నౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లాతో సిఎం చంద్రబాబు

**విశాఖ, నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రికి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సిఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని.. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని.. ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సిఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికాదళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఎపిలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# ఇటలీ రాయబారితో సిఎం చంద్రబాబు భేటీ

## ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ

**విశాఖపట్నం, నవంబరు 13:** ఎపిలో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రిఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబుఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

# గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

>> ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను కేవలం జూమ్‌కాల్‌తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి గారు వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం. విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి. టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడిఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప,చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానం. విశాఖపట్నం మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాసరావు మొదటిస్థానం, గంటా శ్రీనివాస రావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యేలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2. నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలోఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలోఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమోఅంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్‌కు ఇప్పుడు అత్యుత్తమనాయకత్వంఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం**

విశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నో మార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్‌లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్‌లో ఉన్నాయి. 2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి... అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఎపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మాలక్ష ్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్స్ మంత్రిగా అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది. 20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదుమన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష ్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాంప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ - చురుకైన, ఆద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని ఎఐ క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, ఐటి హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష ్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీకి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి నమ్మకాన్ని కల్పిస్తున్నాం.ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్ధమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి ఛైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిటీయే కీలకం

>> గిన ప్రశ్నలకు మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి విచారణలో తెలిపినట్లు తెలుస్తోంది. తన పాలనలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని మరింతగా చాటిచెప్పడానికి అన్ని నిర్ణయాలు బాధ్యతాయుతంగా తీసుకున్నామని, అన్ని రికార్డులు చట్టబద్ధమేనని,అవన్నీ భద్రంగానే ఉంటాయని ధర్మారెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. టెండర్ నియమాల్లో అన్నీ నియమాలను పాటించానని తెలిపారు. అయితే కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరువిప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ప్రస్తుతం ఉత్కంఠగా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారనేదిసమాచారం. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి,( పోద్బలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్‌ముందు వెల్లడించడం హాట్‌టాఫిక్‌గా మారింది. ఇంకా అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా బాగోతం పూర్తిగా తేల్చేపనిలో సిట్ వేగవంతమైన విచారణ చేస్తున్నారు. అదేగాక ఇదేకేసులో కల్తీనెయ్యి సరఫరాలో కీలక నిందితుడు, బోలే బాబాడెయిరీ మేనేజర్ కరీముల్ల కోసం సిట్ బృందాలు వేట మొదలుపెట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శ్రీకాళహస్తి, చెన్నైలో సిట్ అధికారులుదర్యాప్తు వేగంగా చేస్తున్నారు. ఈ కేసులో అపూర్వచావడ అల్లుడు ఏ5గా ఉన్నాడు. తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా అయిన, వినియోగించిన కల్తీనెయ్యి కుట్రలో కీలకం ఎవరనేది ఇప్పుడు సిట్ అధికారుల విచారణలో వెల్లడికావాల్సిన సమాచారం. ఇదిలా ఉండగా టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై ఓ వైపు సిబిఐ సిట్ అధికారులు మరోవైపు సిఐడి అధికారులు పలుకోణాల్లో రాజకీయాలకతీతంగా దర్యాప్తు చేస్తున్న ఈ సమయంలో రాజకీయ హడావిడి తిరుపతిలోనేగాక రాష్ట్రరాజధానిలో కూడా ఎక్కువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం తిరుపతిలో టిడిని నేతలు విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళి పలువురి పేర్లను సూచిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం ఎంతవరకు సమంజసమనేది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్ వాయిదా:**

కల్తీనెయ్యి సరఫరా కేసులో అత్యంత కీలకమైన సూత్రదారిలో భాగస్వామిగా సిట్ గుర్తించిన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ ఈనెల 17వతేదీకి వాయిదా పడింది. నెల్లూరు ఏసిబి కోర్టులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎదుట అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదనలు వినిపించారు. నిందితుడికి బెయిల్‌ఇస్తే సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నఅప్పన్నను తమ కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే 17వతేదీకి వాయిదా వేయడంతో కస్టడీకి ఇస్తారా లేక బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వెలువడిస్తారా అనేది చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

14-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి రా. 12.52
పూర్వఫల్గుణి రా.9.23, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.15-7.00
దు.ఉ.8.28-9.14, 2) మ.12.16-1.01
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యూహాలు ఫలిస్తాయి. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. ముఖ్య మైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. టెంపరరీగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి. వివాదాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం :** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యము పట్ల మెలుకువ అవసరం. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల:** కుటుంబ సమస్యలు తీరి ఊరట కలిగిస్తాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం. జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులతో భవిష్య ప్రణాళికల గురించి చర్చిస్తారు. సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంగారు ఆభరణాల భద్రత పట్ల అప్రమత్తత కలిగి ఉండండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** సెంటిమెంట్ వస్తువుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం చెప్పదగినది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** ఆర్థిక స్థితిగతులలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**మీనం :** విలువైన పత్రములు, డాక్యుమెంట్స్ విషయములు జాగ్రత్తలు పాటించండి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కన్ను పడితే ఖబడ్దార్

>> ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామన్నారు.
ఈనెల 9న ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పవన్ పరిశీలించారు. ఈ క్రమంలో అటవీ భూములు, ఆస్తుల పరిరక్షణ అంశంపై ఆ శాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షి ంచారు. అటవీ భూముల్లో భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్ల ఎంతటి వారినైనా ఉపేక్షి ంచకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. అటవీ భూములను రక్షి ంచి రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని మనో ధైర్యంతో ముందుకు వెళ్దామని భరోసా ఇచ్చారు. మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులకు పవన్ వివరించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ పీఓఆర్, ఛార్జ్ షీట్ దాఖలు చేశామని తెలిపారు. ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నామని కోర్టుకు కేసుల వివరాలు అందచేశామన్నారు. పీఓఆర్, విజిలెన్స్ నివేదిక వివరాలపై చర్చించిన పవన్ అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు వెబ్ సైట్‌లో పెట్టాలని ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయి. వంటి వివరాలు ప్రజలకి తెలియాలని అభిప్రాయపడ్డారు.

అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉందని ఆ ప్రకారం ముందుకు వెళ్లాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ స్పష్టం చేశారు. చట్టం అమలు చేయనందునే మంగళంపేటలో భూములు ఆక్రమణకు గురయ్యాయని వ్యాఖ్యానించారు. సర్వే నంబరు 295, 296లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎం? అది కాలానుగుణంగా ఎలా పెరిగిందో విచారణ చేయాలన్నారు. సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదిక ఉందన్నారు.

వెబ్ ల్యాండ్ మార్పులు ఎలా జరిగాయి ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45.80 ఎకరాలు వాళ్ల అధీనంలో ఉంటే వెబ్ ల్యాండ్ లోకి వచ్చేసరికి ఆ భూమి 77.54 ఎకరాలుగా చూపారన్నారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి అడవి మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చిందని ఈ భూమి ఎప్పుడు చేతులు మారిందనేది తెలుసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

పెద్దిరెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటవీ భూముల గురించి వారి అఫిడవిట్ లో తప్పుడు సమాచారం అందించారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. న్యాయ నిపుణుల సలహాతో ముందుకెళ్లాలని ఆదేశించారు. పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై విచారణ జరిపిన విజిలెన్స్ కమిటీ రిపోర్టులో భూ ఆక్రమణల వివరాలు పొందుపరిచిందని తెలిపారు. ఈ నివేదిక ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను దోపిడీ చేసేవారు, ఆక్రమించుకునే వారిపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి**

అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటన ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి వచ్చింది. పి.సి.సి.ఎఫ్., సంబంధిత అధికారులతో గురువారం ఉదయం ఈ ఘటనపై చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని స్పష్టం చేశారు.

తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకొందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయండి. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజిలతోపాటు, వాయిస్ మెసేజిలు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుంది అన్నారు.

# జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి

>> దుత్తల నరసింహారెడ్డి హత్య గావించబడ్డారు అహత్యకేసులు చిన్నసుంకిరెడ్డి ముద్దాయి కావడముతో 18.10.2021లో ముద్దాయిలకు జీవిత ఖైదీ విధిస్తు కోర్టు తీర్పు చెప్పింది. ఈయనతో పాటు అరికట్ల సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి బాలస్వామి మాదిగ సుబ్బరాయుడుకు శిక్షపడగా కడప సెంట్రల్‌జైలుకు తరలించారు. అక్కడ శిక్ష పొందుతూ గురువారము ఉదయం చిన్నసుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. భీమునిపాడు గ్రామానికి చెందిన అరికట్ల చిన్న సుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందడముతో రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ప్రగాడ సంతాపం ప్రకటించారు. వీరి కుటుంబ సభ్యులకు ఎప్పటిలాగే తాను అండగా ఉంటానని చెప్పారు.

14-11Pg3exHMNWJQE 3 GNT_14-11Pg3exHMNWJQE.qxd 14/Nov/25 12:27 AM Page 1

వాకిలి
గత వారంరోజుల్లో వెన్నో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
45 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 12 వెల: 6.50

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే



## బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

నేటి ఉదయం 8 గం. నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం

9లో

జూబ్లీహిల్స్ సహా 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

## మొంథా తుఫాన్‌తో ఆస్పత్రులకు రూ. 13 కోట్లు నష్టం

ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2కు రూ. 595 కోట్లు మంజూరు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంతో 40 ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు, పైకప్పులు, ప్రహరీలు దెబ్బతిన్నాయని, వీటి తక్షణ మరమ్మత్తులకు రూ.13.13 కోట్లు అవసరమని వైద్యారోగ్య శాఖ తాత్కాలిక ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 14 ఆస్పత్రి భవనాల మరమ్మత్తులకు రూ.9.54 కోట్లు,విశాఖలో 13 భవనాలకు రూ.1.64 కోట్లు,చిత్తూరు జిల్లాలో ఆరు భవనాలకు రూ.88.25 లక్షలు,విజయనగరం జిల్లాలో మూడు భవనాలకు రూ.77 లక్షలు అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఇక ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2(8,400 క్యూసెక్కుల సామర్థ్యం)నిర్మాణానికి కూ.595.01 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులనిచ్చింది. ప్యాకేజీ 50 కింద సర్వే విచారణ రూపకల్పన, నిర్మాణం, పరీక్షకు గాను ఈ మొత్తాన్ని వినియోగించనుంది. 15 ఏళ్ళపాటు నిర్వహణ,ఇతర కార్యకలాపాలు చేపట్టేలా టెండర్లు ఆహ్వానించేందుకు అనుమతించింది. ఈ నిధులు ప్రపంచ బ్యా ంకు,ఏడీబీ సహకారంతో సీఆర్‌డీఏకు సమకూరుతాయని ప్రభుత్వం తెలిపింది.

## జోగి రమేష్‌కు 25 దాకా రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ, సరఫరా విషయంలో నమోదైన కేసులో మాజీమంత్రి జోగి రమేష్ రిమాండ్‌ను ఈ నెల 25 వరకూ పొడిగించారు. ఆయనతో పాటు ఈ కేసులో మరోనిందితుడైన అద్దేపల్లి జనార్దన్ రావుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఎక్సైజ్ కోర్టు తెలిపింది. ఈ మేరకు గురువారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట వీరిరువురినీ అధికారులు హాజరుపరిచారు. అయితే పోలీస్ కస్టడీ పిటిషన్ల విచారణను మాత్రం ఈనెల 17కి వాయిదా వేస్తున్నట్టు ఎక్సైజ్ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కూడా ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులు చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడుల బెయిల్ పిటిషన్ మీద ఎసిబి కోర్టులో విచారణ జరిగింది. అయితే.. ఈకేసుపై ఈనెల 17న మరోసారి విచారణ చేపట్టనున్నట్టు న్యాయ స్థానం తీర్పు వెలువరించింది.

## కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి



చిన్నసుంకిరెడ్డి(ఫైలు)

**కోవెలకుంట్ల, నవంబరు 13,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కడప సెంట్రల్ జైలులోజీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న అరికట్ల చిన్నసుంకిరెడ్డి(70) గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కుర్చీలో కూర్చొనే మృతి చెందాడని జైలు వర్గాలు అంటున్నాయి. అయితే ఈయనను వెంటనే నిమ్సుకు తీసుకునివెళ్లగా అక్కడ మృతి చెందాడని అసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. అయిన దుత్త నరసింహారెడ్డి హత్య కేసులో ముద్దాయి10.5.2013వ తేదిరేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో కలుగొట్ల వద్ద >>2

## రూ. 82 వేల కోట్లతో రాష్ట్రంలో రెన్యూ పవర్ ప్రాజెక్టులు



గురువారం విశాఖలో రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

### సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హాతో సిఎం చంద్రబాబు భేటీ

### మంత్రి లోకేష్ సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు

**విశాఖపట్నం, నవంబరు 13,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14,15తేదీల్లో జరిగే 30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయులు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూపవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూపవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సిఇఒ సుమంత్ సినా త్వోతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎపి ముందంజలో ఉందని,పర్యావరణ పరిరక్షణతోపాటు వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఈ >>2



సిఐఐ సమ్మిట్‌కు ఏర్పాట్లు పూర్తయిన దృశ్యం

## సమ్మిట్‌కు అంతా రెడీ

### ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

హాజరుకానున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, పలువురు రాష్ట్ర మంత్రులు

30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగనున్న 30వ సిఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈసదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగాఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్లను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి. >>2



గురువారం విశాఖలో పలు కంపెనీలకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

### ఈ నెలాఖరుకే విశాఖలో ఎఐ హబ్‌కు శంకుస్థాపన

### 30 వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు భూమి పూజ చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 13, ప్రభాతవార్త:** కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ తమ యుఎస్‌డి 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ. 1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ >>2

## మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

### బాబ్రి మసీదు కూల్చివేత రోజు డిసెంబరు 6న ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో పేల్చేందుకు 'ఉగ్ర' ప్రణాళిక



గురువారం హైదరాబాద్‌లో తనిఖీలు జరుపుతున్న దృశ్యం

### మారుతి స్విఫ్ట్, ఫోర్డ్ ఐకాన్ వంటి పాత కార్లు వాడకం!

### ఎన్ఐఎ, ఢిల్లీ పోలీసుల విచారణలో నిందితులు వెల్లడి

### మసూద్ అజర్ సోదరి మహిళా వింగ్‌తో షహీన్ నిత్యం సంప్రదింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఎర్రకోట వద్ద కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత దినం డిసెంబరు ఆరవ తేదీదేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో కారుబాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పన్నాగం పన్నారు. ఎన్ఐఎ, ఢిల్లీపోలీసుల విచారణలో అరెస్టు అయిన నిందితులు వివరించిన వివరాలనుచూస్తూంటే దేశంలో భయోత్పాతం సృష్టించాలన్న కుట్రలతోనే ఉన్నట్లు తేలింది. బాబ్రీమసీదును డిసెంబరు ఆరవ తేదీనే కూల్చివేసినందున అందుకు ప్రతీకారంగా ఈ పేలుళ్లు చేయాలని నిర్ణయించినట్లు ఉగ్రవాదులు విచారణలో వెల్లడించారు. దశలవారీగా ఆరుదశల్లో ఈ పేలుళ్లు చేయాలని,ముందుగా ఢిల్లీలో ఆరు ప్రాంతాల్లో ఈపేలుళ్లునిర్వహించేందుకు సిద్ధంచేసారు. ఇందుకోసం హుండై ఐ20, మారుతిసుజుకి బ్రెజ్జా, స్విఫ్ట్ డిజైర్, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ వంటి వాహనాలు కూడా సిద్ధంచేసి వాటిని బాంబులు,పేలుడు సామగ్రి రవాణాకు లేదా వాటిని అమర్చి పేల్చేందుకు సిద్ధంచేసారు. వీటిలోభాగంగానే ముందు ఎర్రకోటవద్ద సోమవారం పేల్చాలని భావించారు. అయితే ఆరోజు మూసివేయడంతో మరుసటిరోజు పార్కింగ్ ప్రాంతంలో వీటిని పేల్చారని సమాచారం. ఇందుకోసం పాతకార్లుకొన్ని, అనేకసార్లు విక్రయించిన డబ్బాకార్లనే వీరు ఎంచుకున్నారు. వీటివల్ల పోలీసులు వాటినిగుర్తించడం కూడా కష్టమన్నది వారిభావన. బ్రెజ్జా హెచ్ఆర్ 87 యు 9988 కారు ఫరీదాబాద్‌లోని అలఫలా విద్యాసంస్థ >>2

## అటవీ భూములపై కన్ను పడితే ఖబడ్దార్

### ఎంతటి వారినైనా ఉపేక్షించం

### పెద్దిరెడ్డి ఆక్రమిత భూములపై వీడియో విడుదల చేసిన డిసిఎం పవన్

### ఏనుగు దాడిలో మరణించిన కట్టయ్య కుటుంబానికి రూ. 10 లక్షలు



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీ భూముల జోలికి వెళ్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణపై న్యాయ నిపుణుల సలహాతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ నివేదికలో ఆక్రమణల విషయం వెల్లడైందన్న పవన్ చర్యలకు వెనకాడవద్దని స్పష్టం చేశారు. వన్య ప్రాణి రక్షిత ప్రాంతాలను కబ్జా చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని తేల్చిచెప్పారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన అటవీభూముల వివరాలను డిప్యూటీ సిఎం పవన్ తన ఎక్స్ ఖాతాలో అప్‌లోడ్ చేశారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలను ఆ శాఖ వెబ్ సైట్‌లో వెల్లడించాలంటూ ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకి తెలియాలని సూచించారు. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠినచర్యలకి ఉపక్రమించాలని స్పష్టం చేశారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ నివేదికల ప్రాతిపదికగా ముందుకు వెళ్లాలని అధికారులకు తేల్చిచెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని నిలదీశారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అన్న పవన్ వాటిని ఆక్రమించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కచ్చితంగా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములను కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన సమయంలో హెలికాప్టర్ ద్వారా పవన్‌కల్యాణ్ పరిశీలించి ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మరోవైపు మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అని వాటిని ఆక్రమించిన వారు కచ్చితంగా శిక్షార్హులని స్పష్టం చేశారు. అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. మంత్రివర్గ సమావేశంలో పెద్దిరెడ్డి,ఆయన కుటుంబ సభ్యుల ఆక్రమణలపై తన వద్ద ఉన్న నివేదికలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని ఇటీవల సీఎంతో పాటు సహచర మంత్రుల వద్ద పవన్ ప్రస్తావించారు. త్వరలోనే అన్నివివరాలతో >>2



## బోర్డు, కొనుగోళ్ల కమిటీయే కీలకం

● వారు చెప్పిందే చేశానన్న ధర్మారెడ్డి ● కల్తీనెయ్యి కేసులో రెండు రోజులు జరిగిన విచారణ ● భక్తితోనే విధులు నిర్వహించానన్న మాజీ ఇఒ

**తిరుపతి,నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా, దాన్ని వినియోగించారనే ఆరోపణలపై నమోదైన కేసులో సిబిఐ సిట్ అధికారులు చేపట్టిన దర్యాప్తులో రెండురోజులపాటు మాజీ టిటిడి ఇఒ,అదనపు ఇఒ ఎవి ధర్మారెడ్డిని పలుకోణాల్లో విచారణ చేశారు. సిట్ అధికారుల విచారణలో తనకు తెలిసిందే చెప్పానని, 2020నుండి 2024మేనెల వరకు సరఫరా అయిన నెయ్యి ట్యాంకర్ల విషయంపై ఎలాంటి అంశాలు చోటుచేసుకున్నాయనేది తన సరిధిలోఉన్నదే చెప్పానని ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించిన విషయం విదితమే. తనకు.తన కుటుంబసభ్యులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్నాయని, దేవుని చెంత భక్తితో విధులు నిర్వర్తించానని ఆయన తెలిపారు. తన పాలనలో ఎలాంటి తప్పు చేయలేదని, టిటిడి బోర్డు, కొనుగోళ్ల కమిటీ సభ్యులు చేసిన నిర్ణయాలు, ఆమోదించడం చివరగా ఇఒవరకు చేరుతుందన్నారు. అంతేగానీ బోర్డు నిర్ణయాలనుకాదని అధికారులు చేసేదేమీఉండదనేది ఆయన మనసులో మాట సిట్‌కు వివరించినట్లు తెలిసింది. కల్తీనెయ్యి బాగోతంలో విచారణకు రెండురోజులు హాజరైన మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి కీలక విషయాలను సిట్‌కు వెల్లడించారనేది సమాచారం. సిట్ అధికారుల విచారణ ముగించుకున్న ఆయన ఆ తరువాత కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు. కల్తీనెయ్యి విషయంపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇచ్చానని, విచారణకు సహకరించానని తెలిపారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వహించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తనను కూడా విచారణ చేశారన్నారు.

విచారణకు సంబంధించిన కొన్ని అవాస్తవాలతో భక్తులను పక్కదారి పట్టించవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దనికోరారు. 2020నుండి 2024 వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదేనెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో అడిగిన అన్ని విషయాలకు తన వద్దఉన్న సమాధానాలు తెలిపారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు అడి >>2

## నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

9లో

వార్త

తక్కువ పదాలతో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.

-టిమిలే

# కాలుష్య కాసారంలో నగరాలు!

ఊ దురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లు ఉందికాలుష్య నివారణ విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న నీటి, వాయుకాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు తెస్తున్నా, ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది అమాయకులు బలికాక తప్పదని పర్యావరణవేత్త శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న అభాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగర జనాభా అదనంగా మూడువందల కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు మూడు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో నగరాలకు వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా, పట్టణాల్లో జనాభా యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. మరీ ముఖ్యంగా భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదిన్నర కోట్లు ఉండగా ఇప్పుడు అది దాదాపు యాభై కోట్లకు చేరుకున్నదని చెప్తున్నారు. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా కనీస వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి.

భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఒక ప్రైవేట్ సంస్థ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన ప్రభావం చూపుతున్నదనే విషయం వెలుగు చూసింది. ముఖ్యంగా నగరాల్లోవాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందని హెచ్చరించింది. చెన్నై, కోల్‌కతా, ముంబాయిలతోపాటు హైదరాబాద్‌లో కూడా వాయుకాలుష్యం తీవ్రంగా ఉంది. పారిశ్రామిక కాలుష్యంతో బెంగళూరు నగరం అతలాకుతలం అవుతుంది. ఇక వాహనాలు,నీటి కాలుష్యంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సర్వేలు వెలువడుతున్నాయి. నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడం ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతుంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండిగాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. మరొకపక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో ఆ నది పరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజుకు ఇంత పెరిగిపోతున్నది. మూసీతోపాటు ఎన్నోచెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఈ చెరువుల్లో చేపలు జీవించలేని పరిస్థితి ఏర్పడింది. కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఎంతో దూరంలో లేదని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదుఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర నగరాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండడంతో శ్వాససమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక రోగాల భారిన పడుతున్నారని డాక్టర్లే చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు,నీటి కాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన చరిత్ర, సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్నా వారసత్వ కట్టడాలకు ముప్పు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో ముప్పైతొమ్మిది నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయుకాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. మొత్తం మీద కాలుష్యనివారణకు చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. త్రికరణశుద్ధిగా అమలుకు కృషి చేయాలి. ఈ యుద్ధంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలి.

చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉన్నసిరిసంపద లేవీ తిరిగి చేకూర్చజాలవు.



ఆది శంకరాచార్యులు

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



ఎమర్సన్

# ప్రజావాక్కు



### బీసీలు మోసపోవద్దు

మన దేశ ప్రజాస్వామ్యంలో బీసీవర్గాల సంఖ్య గణనీయమైనది. ఈ వర్గం ఓటుశాతం రాజకీయ పార్టీల విజయానికి కీలకంగా మారింది. అందువల్ల ప్రతి ఎన్నికల సీజన్‌లో బీసీలకు హామీలు, పదవుల వాగ్దానాలు వెల్లువెత్తుతాయి. కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ హామీలు గాలిలో కలిసిపోతాయి. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు, ఆర్థిక పథకాలు ప్రకటించినా, వాటి అమలు స్థాయిలో పెద్ద మార్పు కనపడడం లేదు. పార్టీలకు బీసీలు కేవలం ఓటు బ్యాంకులుగా మారి పోయారు. అసలు నాయకత్వ స్థాయిలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం చాలా అరుదు. కొద్దిమంది ప్రతీకాత్మక నాయకులను ముందుకు తెచ్చి మొత్తం వర్గాన్ని మోసం చేయడం జరుగుతోంది. ఈపరిస్థితుల్లో బీసీసమాజం రాజకీయ అవగాహన పెంచుకొని, నిజమైన అభివృద్ధి దిశగా ఆలోచించాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### అమలు కాని హామీలు

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని ముందు వెనుక ఆలోచించకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హామీల వర్షం కురిపేస్తుంటారు పార్టీలకు చెందిన నాయకులు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరు మోసం చేసినా మరొకరు మంచి చేయకపోతారా అనే ఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. అలానే సంవత్సరం ముందు ఎపిలో ప్రభుత్వ మార్పిడి చేశారు. వై.యస్ ఆర్‌సిపిని తప్పించి తెలుగుదేశంకి పట్టంగట్టారు. అయితే వీరు ఒరగబెట్టిందేమీ లేదనిటాకి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదు. దాని ప్రస్తావనే లేదు.

- ఎమ్. రామారావు, హైదరాబాద్

### నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్ననిరుద్యోగ భృతి పథకంలో అర్హులందరికీ నిరుద్యోగ భృతి పంపిణీ చేయాలి. ఉన్నత విద్య చదివిన అరవైఏళ్లలోపు నిరుద్యోగులు ఎందరో ఉన్నారు. కనీసం ఐదు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తే బాగుంటుంది. కాలయాపన చేయకుండా వెంటనే అందివ్వాలి.

- ఎన్. బాషా, నెల్లూరుజిల్లా

### కట్నం వేధింపులను ఆపలేమా?

కట్నం అనే బాధకరమైన సంస్కృతి భారత సమాజానికి ఇంకా సమాజానికి ఒకతీవ్రమైన జాడ్యంగా నిలవడం బాధాకరం. తెలంగాణ బాసరమండలంలోని దొండపూర్‌గ్రామంలో మాధవి ఆత్మహత్య సంఘటన యావత్ సభ సమాజానికి ఒక మరిచిపోలేని ఘటనగా నిలిచింది. వివాహానంతరం భర్త మద్యపు అలవాట్లు, అత్తింటి నిరంతర వేధింపులు ఆమె జీవితాన్ని నరక యాత్రలోకి నెట్టాయి. ఈ సంఘటన మహిళల భవిష్యత్తుకే కాదు, సమాజ మానవతాకే హెచ్చరిక. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కాపాడాల్సిన చట్టాలు అనేకం ఉన్నప్పటికీ, అవి అమలులో విఫలమవుతున్నవి. బాధితుల కోసం వేగవంతమైన, సమర్థవంతమైన రక్షణ అందడం లేదు. ప్రతి జిల్లా, మండలంలో ప్రత్యేక విచారణ కేంద్రాలు ఉండాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటికాలంలో చిన్నపిల్లల చేతుల్లోకూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అని మొద లైన ఈ అలవాటు క్రమంగాహానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడంవల్ల కంటిచూపు తగ్గిపోవడం, నిద్రసరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్ మరియు వీడియోల తో సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టి తగ్గి పోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని పరిమితం చేసి, పర్యవేక్షణలో ఉంచాలి. పిల్లలకు ఎప్పుడుపడితే అప్పుడు మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా కట్టుదిట్టం చేయాలి.

-పి. రాజేష్, నల్గొండ జిల్లా

### మద్యాన్ని నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చేజనం ఆమార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణ దార్లు ఏమి చేయలేకపోతున్నారు. ఇకపై కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆరోగ్య, శ్రామికశక్తిని హరిస్తున్న మధుమేహం!

**మధుమేహం బారిన పడ్డాకే చాలా మందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది.**



డాక్టర్ టి. సేవకుమార్

మధుమేహ బాధితుల పరంగా భారత దేశం ప్రపంచానికే రాజధాని అయితే ,దక్షిణాది రాష్ట్రాలు భారతదేశానికి రాజధానులుగా మారాయని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ఇప్పటికే మన దేశంలో 20 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సుగల వారిలో11.5 మధుమేహ బాధితులే . మధుమేహ బాధితుల సంఖ్య ఇప్పుడు 101 మిలియన్‌లకు చేరింది. ఇంకా గుర్తించకుండా దేశంలో నిద్రాణంగా ఉన్న వారి సంఖ్య 38.6 మిలియన్ లని ఒక అంచనా. అంతేకాక అతి త్వరలో మధుమేహ బాధితులలో చేరబోతున్న 'ప్రీ డయాబెటిక్స్' సంఖ్య ప్రతి వంద మందిలో 16 మంది ఉన్నారంటే మధుమేహ వ్యాప్తి పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చును. పేద,ధనిక, స్త్రీ ,పురుష వయోభేదం లేకుండా నేడు దేశంలో మధుమేహం విజ్ఞంభిస్తోందడానికి నిదర్శనం పై సంఖ్యలే. మనదేశంలోనూ దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధిక సంఖ్యలో మధుమేహ బాధితులున్నారు. గోవా, పుదుచ్చేరి రాష్ట్రాలలో ప్రతి వందమందిలో 26మంది ఉంటే, కేరళలో 25మంది ఉన్నారని సర్వేలు తెలుపుతున్నాయి. మనరెండు తెలుగు రాష్ట్రాలలో సరైన గణాంకాలు,సర్వేలు లేవు కానీ, గోవా,కేరళ రాష్ట్రాల్లో కంటే కాస్త ఎక్కువగానే మధుమేహ బాధితులున్నారని, ప్రతిరోజు ఆసుపత్రులను, డయాగ్నొస్టిక్ సెంటర్లను ఆశ్రయిస్తున్న వారిని బట్టి తెలుస్తోంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మధుమేహం క్రమంగా వేగాన్ని పుంజుకొంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే మధుమేహం నియంత్రణ, నిరోధమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మధుమేహ కారక ఇన్సులిన్‌ను,కనుగొన్న సర్ ఫెడరిక్ బ్యాంటిన్గ్ పుట్టినరోజైన నవంబర్ 14 వ తేదీని "ప్రపంచ మధుమేహ నిరోధక దినం'గా జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. అంతేకాక ప్రతి సంవత్సరం ఒక నినాదం కూడా ఇవ్వడం జరుగుతోంది .ఈ సంవత్సరం 2025కు మధుమేహం వెల్ బీయింగ్ లక్ష్యంగా వివిధ వయసులలో గల మధుమేహ బాధితులలో వ్యాయామాన్ని ప్రోత్సహించడం ,ఆహార నియమాలను పాటించేలా చేయడం ,పోషకాహారం తీసుకోవడంలో సహకరించడం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి, ఆందోళనలను తొలగించడం వంటి విషయాలలో చేయూత అందించి ,మనలానే మధుమేహ బాధితులకు సైతం మెరుగైన జీవన పరిస్థితులకు సహకరించాలన్నది ఈ నినాదముఖ్యఉద్దేశం. ఈ నినాద లక్ష్యసాధనలో మనందరం భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు మనిషి జీవన విధానం, ఆహారంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు మధుమేహం వంటి జీవితకాల దీర్ఘవ్యాధులకు ఆజ్యంపోస్తున్నాయి.

కారణాలు ఏవైనా అతి చిన్న వయసు నుండే ఏమాత్రం శారీరక శ్రమ లేకపోవడం, ఆహారంలో చోటు చేసుకున్న మార్పులు, కల్తీలు, పంట పొలాల్లో వేసే రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులు, విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం,పర్యావరణ మార్పులు, కొత్త కొత్త వైరల్ వ్యాధులు ,వృత్తిపర మానసిక ఒత్తిడి, ఆందోళనలు, జన్యువులలో ఉత్పరివర్తనలు ఇలా ఎన్నో కారణాలు, రక్తములో షుగర్‌ను నియంత్రించే ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాస్ (క్లోమగ్రంది)ను అసాధారణ రీతిలో ప్రభావితం చేయడం జరుగుతోంది. శరీర అవసరాలకు సరిపడా ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవటం, ఇన్సులిన్ పనితీరులోని లోపాలు( రెసిస్టెన్స్) శరీర కణాలు ఇన్సులిన్‌ని వినియోగించుకోలేకపోవడం...వెరసి రక్తంలో అసాధారణ స్థాయిలో షుగర్ శాతాన్ని పెంచేస్తున్నాయి. ఈ అధిక స్థాయిలో రక్తంలో గల షుగర్





అన్ని శరీర అవయవాలలో రక్తంతోపాటే చేరి,తీవ్ర ప్రభావం చూపుతోంది. అందుకే షుగర్‌ను 'వైట్ పాయిజన్'గా పేర్కొనడం జరిగింది. నేడు మనం ఆహారం రుచిగా ఉండాలి, కంటికి ఇంపుగా ఉండాలి అనే చూస్తున్నాం కానీ, వాటిలో గల పోషక విలువల గురించి గానీ, ఆ రుచికి వాడుతున్న వివిధ రకాల రసాయనాలను గురించి గానీ,కంటికి ఇంపుగా కనిపించేందుకు వాడుతున్న రంగుల గురించి గానీ ఆలోచించటం లేదు.తగరపు కాగితాలు,ప్లాస్టిక్ కవర్‌లు పాలు,కాఫీ, టి, కర్రీ, బిర్యాని వంటి వాటి ప్యాకింగ్ వాడుతున్నాం .ఆ వేడి పదార్థాలలో ప్లాస్టిక్ కరిగిపోయి ఆహారంలో కలుస్తుందన్న విషయం గుర్తించడం లేదు. కాఫీ కప్పులు, గ్లాసులు కాగితాలతో చేసినా, వాటి లోపల ద్రవపదార్థాలను పీల్చకుండా ఉండేందుకు రసాయనాల పూత ఉంటుందన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఫంక్షన్‌లలో పింగాణీ కప్పులు ,స్టీల్ గ్లాసులు వాడడం ఎప్పుడో పూర్తిగా మానేశాం. అంతేకాక మోదుగు,బాదం చెట్ల ఆకులతో చేసిన ప్లేట్లు లేదా విస్తరాకులు తగ్గిపోయి,పేపర్‌తో రసాయనాల పూతతో తయారుచేసిన అందమైన ప్లేట్లను వాడుతున్నాం. ఈ రసాయనాలన్నీ తేలికగా నీటిలో కరిగి,తినే ద్రవరూప, ఘనరూప పదార్థాలతో కలిసి జీర్ణాశయంలోకి పోతున్నాయి. చివరకు రక్తంలో చేరి ప్రతి అవయవానికి సరఫరా అవుతున్నాయి. ఇవి శరీరంలోని అన్ని హార్మోన్లపై, అవయవాలపై ప్రభావం చూపుతున్నాయి. చివరకు గోళ్లు, వెంట్రుకలను కూడా వదలడం లేదు. శరీరం అంతా విషమయం అవుతుంది. అందులో ముఖ్యంగా అతి సున్నిత అవయవం అయిన ప్యాంక్రియాస్ పై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అది సహజ సిద్ధంగా ఉత్పత్తి చేసే ఇన్సులిన్ ,శరీర అవసరాలకు సరిపడా ఉత్పత్తి చేయకపోవడం, లేదాఉత్పత్తి చేసిన శరీర కణజాలాలలో రెసిస్టెన్స్ వచ్చి వినియోగపడకపోవడం వల్ల చివరికి రక్తంలో షుగర్ స్థాయి అసాధారణ రీతిలో పెరిగిపోవడం జరుగుతోంది. అదే ఇప్పుడు మన వేధిస్తున్న సమస్య మధుమేహం. శరీరంలో శక్తిని జ్వలింపచేసే సహజ ఇన్సులిన్ కు అస్వస్థత చేస్తే ,ఇన్సులిన్‌తోపని చేయించుకోవడం లేదా ఎక్కువగా ఉత్పత్తి చేయడం కోసం ప్రతి రోజు శ్రమ పడక, మందులు వాడక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఒకసారి మధుమేహం వచ్చిందని నిర్ధారించాక ఇక జీవితాంతం దాని గురించి ఆలోచించక తప్పదు. ప్రతినెల రక్త పరీక్షలు ,వైద్యుని సంప్రదింపులు ,మందుల వాడకం ,ఆహార నియమాలు పాటించటం, క్రమం తప్పక వ్యాయామం చేయడం,మళ్లీ రక్త పరీక్షలు, వైద్యులు,మందులు, ఇలా ఒక విష వలయంలో చిక్కుకుపోతున్నారు. మధుమేహ బాధితులు, వైద్యులు కాగితాలపై ప్రింట్ చేసి ఇచ్చే నియమాలు ప్రాక్టికల్‌గా పాటించటం అంత తేలిక కాదు. అలానే వ్యాయామంకు సమయం దొరకపోవడం, స్థలం దొరకపోవడం కూడా చాలామంది ఎదుర్కొనే సమస్య .ఇక రక్త పరీక్షలు, వైద్యుల సలహా,మందులు నేడు చాలా ఖరీదైపోతున్నాయి. ఇక కాంప్లికేషన్లు గురైన వారికి అయితేఇంకా ఖర్చు ఎక్కువవుతుంది. సంపాదనలో కొంత భాగం తప్పక మధుమేహ నియంత్రణకు ఖర్చు పెట్టక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఇంట్లో మధుమేహ బాధితులు ఇద్దరు ముగ్గురు ఉంటే ఆ ఖర్చు మరింత పెరుగుతుంది.ఆనందంగా ఏ ఆహారం తీసుకోలేరు. రుచిగా ఉందని ఏ ఆహారం ముట్టుకున్న లోపల ఉన్న మధుమేహం భయపెడుతూనే ఉంటుంది. ప్రశాంతంగా ,స్వేచ్ఛగా ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. మధుమేహ బాధితులు తమ శత్రువులకు కూడా ఈ కష్టాలు రాకూడదని అనుకుంటారు. కానీ వీరు షుగర్ రాకముందు జాగ్రత్తలలో ఎంతో అజాగ్రత్తగా ఉంటారు. మధుమేహం బారిన పడ్డాకే చాలామందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేం దుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజా రోగ్యసమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది. •

# మన పొదుపే ఆరోగ్యానికి మదుపు

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

రెక్కాడితేనే డొక్క నిండని అత్యాధునిక అకాలాలు. నిరుద్యోగుల బతుకు బహు వెతలు. నిరుపేదల అనంత ఆకలి పోరాటాలు. నైపుణ్య చేతులకే పరిమితమైన పనులు, ఆదాయాలు. దినసరి కూలీ రేట్ల పతనాలు. ఆదాయం బహు పలుచన, కోరికలు ఆకాశాన. చుట్టూ సమస్యల విష వలయాలు. రేపటికి లేదు భరోసా. నేడు పని దొరుకుతుందన్న ఆశలు కరువు. ఇన్ని సంక్షోభాల నడుమ డిజిటల్ యువత తమ కుటుంబ స్థాయిని మరిచి, విచ్చలవిడిగా, అనాలోచితంగా, విచక్షణారహితంగా ధనాన్ని నీళ్ల వలె ఖర్చు చేయడం చూస్తున్నాం. ఆదాయానికి, ఖర్చుకు సంబంధం లేకుండా పోతున్నది. నేటి ఆదాయం రేపటి విపత్తుల్లో ఆదుకుంటుందన్న ఇంగితం మరిచారు యువజనులు. ఆర్థిక క్రమశిక్షణ లోపించి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతూ, అశాంతి నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. రాబడి కన్న ఖర్చులు అధికం అవుతున్నాయి. ఎంత సంపాదిస్తున్నామనేది ముఖ్యం కాదని, ఎంత ఆదా లేదా పొదుపు చేస్తున్నామనేది ప్రధానమని తెలుసుకోని యువత నేడు ఆర్థిక నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. రేపటి ఆపదలు చెప్పిరావు. ఆపద వచ్చినపుడు బ్యాంకు బ్యాలెన్స్ ఖాళీగా ఉంటుంది. ఇలాంటి ఆర్థిక సంకట స్థితికి కారణం నేటి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో పొదుపు ప్రాధాన్యం తెలియకపోవడమే అని నిర్ధారించాల్సిన సమయం ఆసన్నమైంది. నేటి విద్యా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు పాఠాలు చెప్పడానికి అవకాశం లేకుండా పోయింది. ఎంత ఖర్చు పెడితే అంత గౌరవం పెరుగుతుందనే దురభిప్రాయంలో యువత కొట్టుమిట్టాడుతోంది. చిన్నప్పటి నుంచేపిల్లల్లో పొదుపు పట్ల అవగాహన కల్పించాలి. పొదుపుకు, పిసినారి తనానికి వ్యత్యాసం నేర్పాలి. సంపాదించిన నెలసరి వేతనంతో కొంతమేరకు పొదుపు చేయడం కనీస కర్తవ్యమని నేర్పుకోవాలి. మొక్కై వంగనిదే, మానై వంగదు కదా. లేత మనసుల్లో ఆర్థిక అక్షరాస్యత బీజాలు నాటాలి. చిన్నతనంలో పొదుపు పాఠాలు నేర్పిన పిల్లలు రేపటి కుటుంబానికి సుఖ సంతోషాలను అందించగలదని తెలుసుకోవాలి. కనీస అవసరాలకు, విలాసాలకు వ్యత్యాసం నేర్పాలి. నేటి డిజిటల్ యువత ఉద్యోగాలు చేస్తూ పరిమిత వేతనాలను పొందుతున్నారు. తాము పొందిన వేతనాలతో కుటుంబాలను సజావుగా నడపడం లేదు. ప్రాధాన్యాలు మరిచిపోతున్నారు. విలాసాలు కూడా కనీస అవసరాలు అనుకుంటున్నారు. డబ్బు చేతిలో ఉన్నపుడు చేతులకు ఎముకలు లేవన్నట్లు అనాలోచితంగా ఖర్చు చేస్తున్నారు. ధనం ఉన్నపుడు ఎగిరి పడడంతో పాటు లేనప్పుడు అప్పులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. విలాసాలకు, కనీస అవసరాలకు వ్యత్యాసాలు మరిచి పోతున్నారు. ఎంత సంపాదించిన నెలలోని తొలి వారంలోనే ఖర్చు పెడుతున్నారు. రేపటి అనుకోని ఆపదలను తట్టుకోవడానికి పొదుపు ధనం వినియోగపడుతుందనే కనీస అవగాహన కోల్పోతున్నారు. నేటి విద్యాలయాలు మార్కులు, ర్యాంకుల పాఠాలు నేర్పుతున్నారు. ఉద్యోగాలు పొందడానికి అవసర విద్యను బోధిస్తున్నారు. సంపాదించిన ధనాన్ని పొదుపుగా వాడుకోవడాన్ని నేర్పేవిద్య కరువైయ్యింది. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకోవడం నేర్పాలి. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవడంబోధించాలి. ప్రమాదాలు చెప్పి రావని,అనారోగ్యాలు అడిగి రావని తెలుసుకోవాలి. అనుకోని విపత్తుల్లో ఆదా చేసిన డబ్బు ఆదుకుంటుందనే ఇంగితం మరిచాం. చిన్నతనం నుంచే పాకెట మనీని దాచుకోవడం నేర్పించాలి. పిల్లలతో పాటు యువతకు డబ్బు ప్రాధాన్యాన్ని, ఖర్చు చేసే పద్ధతులను, పొదుపు చేయవలసిన అవసరాన్ని బోధించాలి. తమ బ్యాంక్‌లో పొదుపు ధనాన్ని దాచుకోవడం బోధించాలి. ప్రతి నెల వేతనంలో కొంత శాతాన్ని విధిగా పొదుపు చేయడం నేర్చుకోవాలి. మన అలవాట్లకు, వ్యయానికి సమీప సంబంధం ఉందని తెలపాలి. నేటి పొదుపు రేపటి భరోసా కావాలి. నేటి బాలలే రేపటి పౌరులు. నేటి ఆదాయమే రేపటి ప్రమాదాలకు చికిత్స. నేటి పొదుపు చేసిన ధనమే రేపటి కుటుంబ సంతోషాలకు పునాది. •

# నిరుద్యోగులకు ఏదీ ఉపాధి గ్యారంటీ?

ఆర్.భాస్కర్ రెడ్డి

ఎన్నో దశబ్దాలుగా ఈ ప్రాంత నిరుద్యోగుల ఆశలు అడియాశలు అయ్యాయి. చేసిన బలిదానాలకు అర్థం లేకుండా పోయింది. ప్రారంభించిన ఉద్యమాలు, ఆత్మార్పనాలు అన్ని వృధా ప్రయాసే అనే నిరాశలో,నిరుత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో వున్న నిరుద్యోగులు ఒక రకమైన మానసిక సంఘర్షణ చేస్తున్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో దశాబ్దాలుగా ఉద్యోగాలకోసం ఈ ప్రాంత నిరుద్యోగులు తమకు జరుగుతున్న అన్యాయాలను ఎలిగెత్తి చాటారు. ఇక విసుగు చెంది స్వరాష్ట్రంలోనే తమ ఆకాంక్షలు నెరవేరుతాయని 1969లో తొలి తెలంగాణ ఉద్యమం నడిపి విద్యార్థులు అమరులు అయ్యారు. ఆ తర్వాత కూడా ఈ ప్రాంత విద్యార్థి, నిరుద్యోగులకు నష్టం జరగడాన్ని తట్టుకోలేక మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1200మంది ఆత్మార్పణ చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశానికి అర్థం అయ్యేలా చేశారు.ఇది చరిత్ర. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 అయ్యాక కూడా నిరుద్యోగుల, విద్యార్థుల ఆకాంక్షలు ఆవిరై ఒక తరం భవిష్యత్తు నాశనం అయింది. వేసిన ఉద్యోగ ప్రకటనలు అయితే కోర్టు మెట్లు ఎక్కడంతోనే మొదటి దఫా ప్రభుత్వం పనితనం అయింది. రెండో దఫా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు లీకేజీలతో గడిచింది. దీనితో విసుగు చెందిన నిరుద్యోగ, విద్యార్థి యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో నూతన ప్రభుత్వం కోసం గత ప్రభుత్వాన్ని తిరస్కరించారు. ఇప్పుటి ప్రభుత్వం గతంలో జరిగిన పొరబాట్లు జరగకుండా మొదటగా టిఎస్‌పిఎస్‌సి బోర్డ్‌ను ప్రక్షాళన చేశారు. ఇంకా టిఎస్‌పిఎస్‌లో ఖాళీగా వున్న ఉద్యోగాలను మొదటగా భర్తీ చేసిన తర్వాతే ఉద్యోగ ప్రకటనలు జారీచేయాలని అనుకున్నారు. వేసే ఉద్యోగ ప్రకటనలు కోర్టు మెట్లు ఎక్కకుండా జాగ్రత్త తీసుకోవాలి అని, ఉద్యోగ క్యాలెండర్ మానిఫెస్టోలో చేర్చారు. నోటిఫికేషన్ వచ్చాక మాత్రం ఒక సంవత్సరంలో పూర్తి అయ్యేలా జవాబుదారీ తనంతో, పారదర్శకతతో చేస్తారని ఎదురుచూస్తున్నారు. వివిధ ఉద్యోగ ప్రకటనలకు అర్హత వున్న అందరూ ఎగ్జామ్ రాసేలా సమయాన్ని ఇచ్చేలా ప్రణాళికతో నిర్వహించాలి. కానీ జరింగింది, జరుతుంది చూస్తుంటే నిరుద్యోగులకు అన్యాయం ఇప్పటికీ జరుగుతుంది అని తెలుస్తుంది.ఎందుకంటే గ్రూప్ 2ఎగ్జామ్‌ను పోస్టులు పెంచకుండా పరీక్ష నిర్వహించి వేశారు. గ్రూప్ 3 పోస్టులను కూడా పెంచలేదు.గ్రూప్ 1పరీక్షపై అనేక నీలి నీడలు వున్నాయి. దాదాపు 20 రకాల కేసులు హై కోర్టులో పెండింగ్‌లో వున్నాయి. కానీ కోర్టుకి అఫిడవిట్ వేయడం టీజీపిఎస్‌కి రాలేదు. అసలు సమస్య జి.ఓ. నెంబర్ 55ను తీసి వేసి జి.ఓ.నంబర్ 29ను తీసుకొచ్చి రిజర్వేషన్ సూత్రానికి విరుద్ధంగా ప్రిలిమ్స్‌లో పాస్ అయిన అభ్యర్థుల



ను మెయిన్స్‌కి ఎంపిక చేశారు. ప్రిలిమ్స్ పరీక్షలో క్వశ్చన్‌లకు జవాబులు తప్పుగా ఇచ్చారని అభ్యర్థులు కమిషన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా పట్టించుకోకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహరించింది. ఇలా చేసే అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి 2011లో ఇచ్చిన గ్రూప్ 1 రెండు సార్లు మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా మెయిన్స్ ఎగ్జామ్స్‌పై పలు రకాల కేసులు వేయడం వలన వాటిని విచారణ చేసిన గౌరవ హైకోర్టు తీర్పును వెలువరిస్తూ మెయిన్స్ మూల్యాంకనం మళ్లీచేయాలని అది సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్‌ను నిర్వహించాలని తీర్పులో తెలియజేసింది. గత ప్రభుత్వంలో రెండు సార్లు ప్రిలిమ్స్‌ను రద్దు చేశారు. ఇప్పుడు ప్రిలిమ్స్ నిర్వహించిన అనేక అపోహలు,అనుమానాలు,అపార్థాలు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు తీరని మానసిక వేదన,ఆవేదనతో ఇబ్బంది పడ్డారు. కేస్‌లో అన్ని కోర్టు పరిధిలో పరిష్కరించాకే మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలని తమ బాధను, మూగ వేదనను ఎవరికి చెప్పాలో తెలియక మానసిక క్షోభను అనుభవిస్తూ మెయిన్స్‌ఎగ్జామ్స్ రాశారు. ప్రభుత్వం ఒకరకంగా యుద్ధ ప్రాతిపదికన గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను పరీక్షలు నిర్వహించి, రిజల్ట్స్ ప్రకటించి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. కానీ గ్రూప్ 1 విషయంలో కూడా ఎగ్జామ్ నిర్వహించాలి అనుకుందే కానీ నిరుద్యోగుల అపోహలను గుర్తించలేకపోయింది. ప్రభుత్వ తప్పు ఇక్కడ లేకున్నా టీజీపిఎస్ ఏం చేస్తున్నట్టు?ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరు చైర్మన్‌లు మారిన కూడా ఈ అవకతవకలకు ముగింపు పలకలేరా?గత ప్రభుత్వం లాగే ప్రతిదీ కోర్టు మెట్లు ఎక్కితే జాబ్ క్యాలెండర్ వేసి ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారు.వీటి అని అన్నిటికీ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ బాధ్యత వహించాలి. అనుమానాలు,అపోహలను తొలగించాల్సిన బాధ్యత రాజ్యాంగ సంస్థ అయిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై వుంది. ప్రభుత్వం కూడా తగిన చొరవ తీసుకోవాలి. గత ప్రభుత్వ తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఇక నిరుద్యోగుల ఆకాంక్షలు ఎవరు తీర్చాలి? ఇంకా ఎన్ని శతాబ్దాలు ఈ అన్యాయం చూస్తూ వుండాలి?ఇప్పటికే ఒక తరానికి అన్యాయం జరిగింది. ఇంకో తరానికి అదే జరుగుతుంది. నిరుద్యోగుల జీవితాలు గత 12 సంవత్సరాలలో తల కిందులు అయ్యాయి. నిరుద్యోగులు గ్రామ గ్రామం తిరిగి ప్రజలలో చైతన్యం కలిగించి ఈ ప్రభుత్వ ఏర్పాటులో తగు కృషి చేసిన ఈ రాష్ట్ర నిరుద్యోగులకు కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో కూడా తగిన న్యాయం ఇప్పటికీ జరగట్లేదు. ఇప్పటికి అయిన ప్రభుత్వం, మేధావులు మౌనం వీడి జరుగుతున్న పొరపాట్లను సరిచేయాల్సిన తక్షణఅవసరంవుంది. అవసరం అయితే నిరుద్యోగులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇవి అన్నీ జరిగేలా నిరుద్యోగుల జీవితాలలో మార్పు వచ్చేలా చేస్తారు అని యావత్తు తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువకులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారంటీల లో నిరుద్యోగ భృతి అమలు చేయకున్నా, ప్రభుత్వ ఉద్యోగాల గ్యారంటీ ఇస్తే చాలు. •

## క్విస్ కళాశాలలో నవంబర్ 26న అంతర్జాతీయ సదస్సు

**- బ్రోచర్ ఆవిష్కరించిన యాజమాన్యం అంతర్జాతీయ యూనివర్సిటీల భాగస్వామ్యంలో నిర్వహణ**

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నవంబర్ 26న అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి మీడియాకి తెలియజేశారు. ఇంటర్నేషనల్ మల్టీ కాన్ఫరెన్స్ ఆన్ ఇంజినీరింగ్, సైన్స్ టెక్నాలజీ (ఎంసెట్ 2025) పేరుతో ఈ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ను విడుదల చేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, యూనివర్సిటీ ఆఫ్ పర్పిచ్యువల్ హెల్ప్ సిస్టమ్ డాల్టా ఫిలిపైన్స్ యూనివర్సిటీ, టాగుయిగ్ సిటీ యూనివర్సిటీ ఫిలిపైన్స్ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహించనున్నారు. ట్రాన్స్ ఫార్మింగ్ సొసైటల్ ప్రోగ్రెస్ ట్రూ ఇంటిగ్రేటెడ్ సైన్స్, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై వివిధ దేశాల నుంచి రిసెర్చ్ పేపర్లు ఈ సదస్సులో ప్రజంట్ చేయనున్నారని కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ బ్రోచర్ విడుదల కార్యక్రమంలో అంతర్జాతీయ యూనివర్సిటీలకి చెందిన ప్రముఖులు ఆన్ లైన్ ద్వారా హాజరై ఇలా అన్నారు... ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, రిసెర్చ్ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచి పరిణామం అని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సదస్సుల ద్వారా కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రపంచంలోకి వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ మోళిచంద్ర పర్యవేక్షించారు.

## విద్యుత్ అధికారులతో యండి సమీక్షాసమాశం

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి గురువారం ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్య ఘర్ పురోగతి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, స్మార్ట్ మీటర్ల గురించి, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షను, బకాయిలపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. పియం కుసుం పథకం అమలు కోసం కావలసిన భూములను సేకరణ త్వరతగతిన పూర్తి చేయాలని అదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, మూర్తి, వెంకటేశ్వర్లు, ఎస్. ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈ లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ పదవి అంటే బాధ్యతగా తీసుకోవాలి

**- నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గంలోని మండల కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్ లు, యూనిట్, విలేజ్ బూత్ కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మీ, మాజీ శాసనసభ్యులునారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి పార్టీ బలం పెంచే దిశగా ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలని హితువు పలికారు. అధికారంలో ఉన్న మన కూటమి ప్రభుత్వంలో మన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాల్సిన బాధ్యత నాయకులుగా మనపై ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మనం నిబద్ధతతో పని చేసినప్పుడు, అదే పార్టీకి ప్రజల్లో మంచి పేరు తెస్తుందని, చిన్నచిన్న తప్పులు నాయకులు



చేస్తే అది పార్టీకి చెడ్డ పేరు తెస్తుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మనం నిలబెట్టుకుని చైతన్యంతో, పార్టీ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్‌బాబు నిరంతరం పడుతున్న కష్టంచూస్తున్నాం. ముఖ్యంగా కూటమి పక్షాలైన మిత్రపక్షాలను కలుపుకు పోతూ, గ్రామాలలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి సంక్షేమం అందరికీ చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. మనో ధైర్యాన్ని నింపాలని దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగిరే వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త చేయిచేయి కలిపి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు దర్శి మరెళ్ల వెంకటేశ్వర్లు, దొనకొండ మోడీ ఆంజనేయులు, కురిచేడు పిడతల నెమిలయ్య, ముడ్లమూరు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్లూరు మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ చిన్నా, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, క్లస్టర్, యూనిట్, బూత్ మరియు టౌన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

### టీడీపీలో చేరిన వైసీపీ వైస్ ఎంపీపీ



తాళ్లూరు మండల వైసిపి వైస్ ఎంపీపీ యిడమ కంటి వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ యిడమకంటి రమాదేవి మరియు తాళ్లూరు మండలంలోని 30 కుటుంబాలు వైసిపి ని వీడి దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఐదు మండల పార్టీ అధ్యక్షులు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, మండల బీసీ సెల్ పిన్నిక రమేష్ యువ నాయకులు నవులూరి సాగర్, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని సుజాత నగర్, పీటీసీ ప్రాంతం, లంబాడి డొంక నందు మొంధా తుపాన్ వళ్ళ వరద ప్రభావిత ప్రాంతాలను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు. స్వయంగా పరిశీలించారు. గతవారంలో మొంధా తుపాన్ వళ్ళ భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి నగరంలోని తదితర ప్రాంతాలను సందర్శించారు. వరద, మురుగు నీరునిల్వ లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ రాధికా, కమీషనర్ వెంకటేశ్వరావు, నాయకులు, అధికారులు పాలొన్నారు.

# జగనన్న కాలనీలో దయనీయ పరిస్థితులు..!

**- మందు బాబులకు అడ్డాగా మారిన వైనం**
**- అడవిని తలపిస్తున్న ఆ కాలనీ.. అయోమయంలో లబ్ధిదారులు**
**- నిర్మాణాలకు నోచుకోలేక నిర్మానుష్యంగా ఉండిపోయిన దుస్థితి**

**పుల్లలచెరువు, నవంబర్ 13, ప్రభాతవార్త**

ఇల్లు కాదు.. ఊళ్లను నిర్మిస్తామని ఆశయంలో 2021 సంవత్సరంలో గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి, వారందరికి గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్ల ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది. వారందరికి వెంటనే ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే ఆచరణలో వైసీపీ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మాణానికి నోచుకోలేదు. అంతే కాకుండా వారికి బిల్లులు కూడా మంజూరు కాలేదు. అప్పటి అధికారులు మాత్రం కాలనీల్లో లక్షల రూపాయల నిధులను వెచ్చించి, విద్యుత్ తాగునీరు, లాంటి సౌకర్యాలను కల్పించారు. లబ్దిదారులందరికి ఇళ్ల పట్టాలను సైతం మహిళల పేరుతో మంజూరు చేశారు. అయితే పుల్లలచెరువు మండల కేంద్రంలో జగనన్న కాలనీని పరిశీలిస్తే ఇక్కడ మొత్తం 100 మందికి పైగా పట్టాలు మంజూరు కాగా నాలుగు, ఐదు మాత్రమే పునాదులు లెవల్ లో గృహ నిర్మాణాలను ప్రారంభించారు. మిగిలిన చోట్ల మాత్రం ఎలాంటి నిర్మాణాలు







ప్రారంభం కాలేదు. అయితే ఈ కాలనీ ప్రస్తుతం మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. సాయంత్రం 6 దాటిందంటే ఆ ప్రాంతంలో మందుబాబులు, యువకులు ఎంచక్కా బైకులపై రైడింగ్‌లు చేస్తూ కాలనీలో ఎక్కడ కనబడితే అక్కడ మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జగనన్న కాలనీ మార్చిన దయనీయ స్థితి కనిపిస్తుంది. కనీసం ఇప్పటి ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు సైతం జగనన్న కాలనీలో ఉన్న వసతులు, సౌకర్యాలు, స్థలాలు పరిస్థితి ఉన్న మౌలిక వసతులు, వాటి పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడం విశేషం. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు కదా అని వదిలేశారో, లేక నిధులు మంజూరు కాక లబ్దిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదో ఆ శాఖ అధికారులకు, ప్రభుత్వానికి తెలియాలి. ప్రస్తుతానికి వచ్చే నెలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం ద్వారా కొత్త ఇళ్లను మంజూరు చేస్తామని ఈ ప్రభుత్వం చెబుతోంది. అదే విధంగా గ్రామీణ స్థలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు లేని, లబ్దిదారులను గుర్తించి వారికి గ్రామీణ ప్రాంతాల్లో 2 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 3 సెంట్లు సైతం ఇస్తామని ఆదేశాలు ఇచ్చింది. ఈ సర్వే కూడా నత్తనడకన సాగుతుంది. అయితే జగనన్న కాలనీలను పరిశీలిస్తే ఆ లబ్దిదారులు ఎం చేయాలి. గృహాలు మంజూరు చేస్తారా లేదా అనే విషయాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇచ్చిన పట్టాలు సైతం రద్దువుతాయా, మనుగడలో ఉంటాయా అనే సమాచారం లేకపోవడంతో లబ్దిదారుల్లో తీవ్ర అయోమయం గందరగోళం నెలకొన్న పరిస్థితి నెలకొంది. అయితే ఈ కాలనీలో ఉన్న విలువైన విద్యుత్ స్తంభాలు, పరివర్తకాలు ఎలాంటి రక్షణ లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో అన్ని చోట్ల ముళ్ళ చెట్లు విపరీతంగా మొలచి ఎవరి స్థలాలు ఎవరివో అర్ధం కాక లబ్దిదారులు తలలు పట్టుకుంటున్నారు. అప్పట్లో సర్వే చేసిన అధికారులు లబ్దిదారులకు ఇంటి స్థలం మంజూరైన చోట మార్కింగ్ ఇవ్వగా ఇప్పటికే కొన్ని సంవత్సరాలు గడవగా ప్రస్తుతం ఆ మార్కింగ్ ఆనవాళ్లు కూడా లేవు. ఇలా దయనీయ స్థితిలో దైర్యంగా కనిపిస్తున్న ఇళ్ల స్థలాలపై అధికారులు ప్రభుత్వం స్పందించి లబ్దిదారులకు భరోసా కల్పించాల్సి ఉంది. అంతే కాకుండా కాలనీలో ఉన్న విలువైన విద్యుత్ పరివర్తకాలు, స్తంభాలు తీగలు చోరీకి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లబ్దిదారులు అధికారులను కోరుతున్నారు. రానున్న రోజుల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మంజూరయ్యే ఇళ్ల నిర్మాణాల్లోనైనా ఈ లబ్దిదారులను గుర్తించి, ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని నిరుపేదలు కోరుతున్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన కమీషన్ సభ్యులు





**ఒంగోలు, ప్రభాతవార్త**

పొదిలి మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఏపి రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు గంజిమాల దేవి గురువారం విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. తొలుత కమీషన్ సభ్యులు ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే రాగిజావ పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులకి ఈరోజు అందించే వెజిటబుల్ పులావ్ తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి అందించే ఆహారంలో నాణ్యత కచ్చితంగా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మెనూ తప్పనిసరిగా పాటించాలన్నారు. కాలం చెల్లిన చిక్కీలు కానీ వంటలో వేసే వస్తువులు వాడకూడదన్నారు. కూరగాయలు కూడా తాజాగా ఉన్న వాటినే వాడాలన్నారు. రాగి జావ, వెజిటబుల్ పులావ్ రుచి చూచి బాగుందని ప్రసంచించారు. ఈ సందర్భంగా వంట మనుషులు ముగ్గురిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. అనంతరం ఎంపీపీ పాఠశాలను సందర్శించి రాగి జావ, మధ్యాహ్నం అందించే భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులనీ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి అందించే కోడి గుడ్లు చిన్నగా ఉన్నాయి అని,ఇలాంటివి తిరిగి పంపించాలని సూచించారు. విద్యార్థులకి అందించే ఒక చిక్కీ పాకెట్ కాలం చెల్లినదిగా గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి అంగన్వాడీ కేంద్రంను సందర్శించి, పిల్లలకి, గర్భిణీ స్త్రీలకి నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. భోజనం రుచి చూచి బాగుందన్నారు. విద్యార్థులకి అందించే కోడి గుడ్లు సైజు మరి చిన్నగా ఉన్నాయని, కోడి గుడ్లు అందించే ఏజెన్సీ కి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి గుడ్లు మరోసారి పంపిణీ చేస్తే ఏజెన్సీ రద్దు చేస్తామన్నారు. పిల్లలకి అందించే ఆహారంలో రుచికరంగా నాణ్యతతో ఉండాలన్నారు.

**అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ**

ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి సంబంధించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల ఫ్రీ డెలివరీలు ఎన్ని అయ్యాయని,ఒక వేళ రెఫర్ చెయ్యాలంటే ఎక్కడికి పంపిస్తారు అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. 63 రకాల టెస్ట్ లు చేయాలన్నారు. అవసరం అయిన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. కమీషన్ సభ్యులు వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, డి ఎం సివిల్ సప్లైస్ వరలక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంచాలపై ఏసీబీ కొరడా

**ఒంగోలు, ప్రభాతవార్త**

రిజిస్ట్రార్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ దాడులు ముమ్మరం చేసింది. గత బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 120కి పైగా కార్యాలయాల్లో ఆకస్మిక సోదాలు జరిగిన నేపథ్యంలో ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికార రిజిస్ట్రేషన్లు, లంచాలు, అక్రమాలపై లోతుగా విచారణ చేపట్టారు. గత రెండు రోజులు క్రితం కూడా ఏసీబీ అధికారులు సబ్‌రిజిస్ట్రార్-2 మీద వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టినట్లు సమాచారం. తనిఖీల్లో అధికారులు రిజిస్ట్రేషన్ పత్రాలు, ల్యాప్‌టాప్‌లో ఉన్న డేటాను క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు వీఆర్వోపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు సమాచారం. ఒక రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక వ్యక్తి వద్ద రూ.4లక్షలు డిమాండ్ చేశారన్న ఆరోపణలు రావడంతో దానిపైవిచారణ సమగ్రంగా చేపట్టినట్లు సమాచారం. కొన్ని రికార్డులు, డాక్యుమెంట్లు సీజ్ చేసి లోతైన దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయని, కొందరు అధికారులుఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా దళారి వ్యవస్థను ప్రోత్సహిస్తూ అడ్డగోలు వ్యవహారాలతో జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒంగోలులో అవినీతి నిరోధక శాఖ ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల రెండు సార్లు దాడులు నిర్వహించడంతో ఒక్క సారిగా కలకలం రేగింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయాలో తనిఖీలు చేసేటప్పుడు తలుపులు మూసి సోదాలు నిర్వహించారు. దీంతో లోపాలు ఉన్న అధికారులు, సిబ్బంది దళారులు తత్తరపాటుకు గురయ్యారు. ఒక వ్యక్తి రూ.30వేలు నగదును కిటికిలో నుంచి బయటకు విసిరేస్తే, మరొకరరు బాత్రూంలో రూ.18వేలు వదిలేశారు. ఈ పని ఎవరు చేశారన్న విషయం నిగ్గు తేల్చేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్కడి సీసీ కెమెరాలతో పాటు




మొబైల్ ఫోన్ల ద్వారా జరిగిన వ్యక్తిగత చెల్లింపులు పరిశీలించారు. డబ్బులు ఇస్తే చాలు ఎంతటి అడ్డగోలు వ్యవహారానికైన వెనుకాడడం లేదు కొందరు అధికారులు. గ్రామీణ ప్రాంత సర్వే నెంబరు వేసి ఒంగోలు నగరంలో చేసిన అక్రమ రిజిస్ట్రేషన్లే దీనికి ఉదాహరణ. ఒంగోలులో వక్ఫ్‌బోర్డు భూముల్లో పలువురు భారీ భవంతులు నిర్మించారు. ఈ భూముల్లో రిజిస్ట్రేషన్లు చట్ట విరుద్ధం. గంటాపాలెం సర్వే నెంబర్లు వేసి కర్నూలు రోడ్డులో ఉన్న స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేశారు. ఒంగోలు చోటు చేసుకుంటున్న భూదందాలు అయితే రాష్ట్ర స్థాయిలోనే సంచలనం సృష్టించాయి. ఫిర్యాదులు అందిన సమయంలో అడపాదడపా విచారణలు అవినీతి నిరోధక శాఖ దాడులు తరువాత అలజడి తప్ప అక్రమబాగోతాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు అధికారులు వసూళ్ల కోసమే ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ రిజిస్ట్రార్-2 అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే వీరి ఆగడాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.

## గ్రామ సింహాలం.. కనబడితే కరిచేస్తాం..

**- పెరుగుతున్న కుక్క కాటు బాధితులు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

*ఒంగోలు నగర పరిధిలో మా మనుగడకు ఇబ్బందుల్లేవని తెలుసుకుని చుట్టు పక్కల ఉన్న వాళ్లమంతా ఇక్కడికి చేరాం. రోజు సమావేశాలు నిర్వహించుకుంటూ.. ఏ కాలనీలో ఏ వీధిలో మా సంచారానికి ఇబ్బందులు ఉండవో చర్చించుకుని అక్కడికి చేరతాం. కనిపించిన వారిపై దాడి చేస్తాం. మా దెబ్బకు చిన్న పిల్లలు, మహిళలు, వృద్దులు బెంబేలెత్తిపోయేలా రెచ్చిపోతుంటాం.*



*నగర పాలకసంస్థ అధికారుల అండదండలు ఉన్నంత కాలం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు. ఎందుకంటే మేము గ్రామ సింహాలం.* ఈ విధంగా నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం ఉన్నా వాటి నియంత్రణకు అధికారులు చొరువ చూపకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నారు. నగరంలో పలానా కాలనీలో వీధి కుక్కల సమస్య లేదు అని చెప్పలేనంతగా పరిస్థితి ఉంది. కొన్ని ప్రాంతాల్లో గుంపులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండడంతో వారు భయకంపితులై వాహనాలు వేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ దారిలోనే రాత్రి వేళల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. కొంత మంది ద్విచక్ర వాహనదారులను కుక్కల ఒకటి వెంట ఒకటి వచ్చి వాహనాలకు అడ్డంపెట్టి వారిని కింద పడేసిన సంఘటనలు కొక్కోలు. ముఖ్యంగా వేమనపాలెం, గద్దలకుంట, రామ్‌నగర్, సంతపేట, లాయర్‌పేట, రాజీవ్ నగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, మామిడిపాలెం, గాంధీనగర్, మంగమూరు డొంక, బిలాల్ నగర్, పులి వెంకటరెడ్డి కాలనీ, ఇస్లాం పేట, గోపాల్‌నగర్, కమ్మపాలెం, మార్కెట్ కూడలి ప్రాంతాల్లో శునకాల సమస్య అధికంగా ఉంది. రాత్రి 10గంటలు తరువాత బస్సు దిగి ఇళ్లకు వెళ్లేవారిని వెంబడిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నగరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో కుక్క కాటుకు గురవుతున్న వారి సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. నగర పాలక సంస్థ అధికారులు కేవలం మొక్కుబడి చర్యలతో సరిపెడుతున్నారు. కొన్నింటిని మాత్రం పట్టుకుని కు.ని ఆపరేషన్లు చేయిస్తున్నారు. వీటి దాడిలో గాయపడిన బాధితులు రోజులు తరబడి ఇంటికే పరిమితం అవ్వాల్సి వస్తుంది. వీధి నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలుమార్లు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కు.ని ఆపరేషన్లు చేయించాం, ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకువచ్చి నగర శివారు ప్రాంతాల్లో వదిలేసి వెళ్తున్నారని, దీంతో సమస్య జఠిలం అవుతుందని నగరపాలక సంస్థ అధికారులు అంటున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెదేపాకు రెండు కళ్ళు

**- ఉపాధ్యక్షుడు మండవ ప్రసాద్**




**బల్లికురవ, నవంబర్ 13, ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా, 1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఐదు సార్లు అప్రతిహతంగా అధికారాన్ని చేజిక్కించుకొని మహాకూటమి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్నారని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండవ ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో నిర్దేశిత లక్ష్యాలను చేదించుకుంటూ ముందుకు పోతుందన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్, గొట్టిపాటి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. మండల పార్టీ అధ్యక్షునిగా దూళిపాళ్ల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా కత్తి అశోక్‌బాబు, కార్యవర్గ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో అత్యంత శక్తి వంతమైన తెలుగుజాతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అచేతన స్థితికి చేరిందన్నారు. ఎటు చూసినా హత్యలు, దౌర్జన్యాలు, ఆక్రమణలు కూల్చివేతల పర్వం రాష్ట్రంలో కొనసాగిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సూపర్‌సిక్స్ పథకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల శంఖారావాన్ని పూరించి, మహా కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, జనసేన షణ్ముఖ్ వ్యూహం అంశాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు. అద్దంకి నియోజకవర్గంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కే విధంగా పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు కోయి పేరయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు దేవినేని నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, మాలపాటి సుబ్బయ్య, మామిళ్ళ ప్రవీణ్, క్లస్టర్ ఇన్‌చార్జి మందలపు సుధాకర్, వివిధ గ్రామాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం


**బల్లికురవ, నవంబర్ 13, ప్రభాతవార్త**



భార్యాభర్తల నడుమ తరచు తలెత్తే అభిప్రాయ బేధాల వల్ల కలుగుతున్న ఘర్షణల కారణంగా గురువారం మండలంలోని అంబడిపూడి గ్రామంలో కోవూరి సునీత ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సునీతను ముందుగా గుంటుపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం అద్దంకి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుండి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## మేజర్ కాలువలకు మహర్ధశ.. మంత్రి గొట్టిపాటి చొరువతో చిల్లచెట్లు తొలగింపు

**బల్లికురవ, నవంబర్ 13, ప్రభాతవార్త**




అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని మండలంలోని ముక్తేశ్వరం మేజర్ కాలువలో చిల్లచెట్లు దట్టంగా అల్లుకోవడంతో కాలువలో నీరు ముందుకు కదలటమే కష్టమైపోయింది. దీంతో నీటి కోసం అన్నదాతలకు ఇక్కట్లు తప్పడం లేదు. మేజర్ పరిధిలోని రైతులు తాము ఎదుర్కొంటున్న ఇక్కట్లను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకు పోయారు. రైతు కష్టాలకు స్పందించిన మంత్రి గొట్టిపాటి సత్వరం సంబంధిత సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో కదిలిన అధికారులు హుటాహుటీన ఎక్స్‌కవేటర్‌ను మోహరించి ముక్తేశ్వరం మేజర్ కాలువ చిల్లచెట్ల తొలగింపుకు గురువారం శ్రీకారం చుట్టారు. రాత్రి వేళ కూడా పనులు కొనసాగుతున్న కారణంగా, ఈ మేజర్ పరిధిలోని సూరేపల్లి, రామాంజనేయపురం, చెన్నుపల్లి గ్రామాల పరిధిలోని 3 వేల ఎకరాల సాగుకు నీటి ఎద్దడి శాశ్వతంగా తీరనుంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని మేజర్లలో చిల్లచెట్ల తొలగింపుకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ముక్తేశ్వరం మేజర్ ఆయకట్టు రైతులు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రుణాలపై రైతులకు కళాజాత ద్వారా అవగాహన


**వెలిగండ్ల, నవంబర్ 13, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కనిగిరి బ్రాంచ్ వెలిగండ్ల సొసైటీ వారి ఆధ్వర్యంలో సహకార బ్యాంకు అందించే ధన వృద్ధి డిపాజిట్ పథకం బంగారంపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు తదితర అంశాల గురించి కళాజాత ద్వారా గురువారం అవగాహన నిర్వహించారు. యడవల్లి చిరంజీవి కళాబృందం వెలిగండ్ల చుట్టు పక్కల గ్రామాలలో కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహకార కేంద్ర బ్యాంకు కనిగిరి శాఖ బ్రాంచ్ మేనేజర్ జే.కృష్ణారెడ్డి, వెలిగండ్ల సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన విచిత్ర వేషధారణలు

**మార్టూరు, నవంబర్ 13, ప్రభాతవార్త**

స్థానిక ప్రముఖ విద్యాసంస్థ రాయల్ స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించిన ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్‌కు విశేషమైన స్పందన లభించింది. పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతకు అద్దం పట్టింది. న్యూస్ పేపర్‌తో డ్రెస్, పాలిథిన్ కవర్స్‌తో డ్రెస్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు వారి పిల్లలను చక్కగా తయారు చేసి ఈ పోటీలకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పి.స్వప్న, క్యాంపస్, ఇన్‌చార్జి రత్నప్రభ, సర్తాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**- మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి**

**- డిఆర్‌డిఏ పీడీ నారాయణ**

**మార్కాపురం , నవంబర్ 13, ప్రభాతవార్త**



మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు చురుకుగా సహకరించాలని డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ కోరారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల సూర్య కన్వెన్షన్ హాలులో గురువారం సాయంత్రం జరిగిన జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల మంజూరులో బ్యాంకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లాలో సుమారు 20వేల ఎస్‌హెచ్‌జీలకు రూ.1600 కోట్ల రుణాలను మంజూరు చేయడమే లక్ష్యంగా బ్యాంకులు పనిచేయాలని పీడీ నారాయణ తెలిపారు. మహిళలు పీఎం ఈజీపీ, పీఎం ఎఫ్‌ఎంబీ వంటి యూనిట్ల స్థాపనకు రుణాలు తీసుకునే సందర్భంలో వాటిని పరిశీలించి వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ యూనిట్లకు ప్రభుత్వం అందించే రాయితీలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమవుతాయని చెప్పారు. మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి. రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తి చేయాలని, డి.ఆర్.డి.ఏ వెలుగు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ బాలక్ రామ్ మజీ, స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ హరి, బ్యాంకు మేనేజర్లు, వెలుగు మార్కాపురం ఏపీఎం పిచ్చయ్య, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు ప్రజాదర్బార్

**యర్రగొండపాలెం, నవంబరు 13, ప్రభాతవార్త**



యర్రగొండపాలెంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 14 తేదీ గురువారం యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రజాదర్బార్‌కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యర్రగొండపాలెం మండలం తెలుగుదేశంపార్టీ అద్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజాసమస్యలు, వాటి పరిష్కారాలమీద ఫోకస్ పెడుతున్నట్లు తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఎరిక్షన్ బాబు అన్ని శాఖలకు చెందిన అధికారులను సమన్వయపరిచి నియోజక వర్గంలోని ఐదు మండలాలలో ప్రజాదర్బార్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఈసారి స్వయంగా ఆయనే పార్టీని సమన్వయపరుస్తూ పార్టీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బారుకు పూనుకున్నారు. అయితే ఈ ప్రజాదర్బారులో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారానికి ఎరిక్షన్ బాబు చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్టీ అధ్యక్షుడు కోరుతున్నారు. అయితే రాబోయే స్దానిక సంస్దల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యాక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకుపోయే ఎత్తుగడలో భాగంగా ఈ ప్రజాదర్భారు నిర్వహిస్తున్నట్లు పార్టీలోని కొందరు చర్చించుకుంటున్నారు.

### ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం షాపును ప్రారంభించిన ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం, నవంబరు 13, ప్రభాతవార్త**



ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన సౌరశక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేస్తుందని ఈ పథకం కింద ప్రతి వినియోగదారులకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుందని యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండరోడ్‌లో గురువారం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంకు సంబందించిన షాపును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సోలార్ బిగించుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు సోలార్ వల్ల ఉత్పత్తి అయ్యే కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రతి నెల వినియోగ దారుడు వినియోగించుకున్న యూనిట్లను మినహాయించుకొని మిగిలిన యూనిట్లకు ప్రభుత్వం నగదును మీ అకౌంట్లలో జమచేస్తుందని తెలిపారు. సూర్యఘర్ యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ ప్రాంతంలో ప్రజలకు సబ్సిడీపై అందిస్తుందని సౌర శక్తి ద్వారా ఇంటికి అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని, దీంతో నెలవారీ బిల్లులు పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. సౌరవిద్యుత్‌ను ఒకసారి బిగించుకుంటే 20-25 సంవత్సరాల పాటు సౌర ప్యానెల్స్ పనిచేస్తాయని తెలియజేశారు. నియోజక వర్గంలోని ప్రజలు సూర్యఘర్ పథకం వినియోగాన్ని అవగాహన చేసుకొని ప్రతిఒక్కరు బిగించుకొని కరెంట్ ఖర్చులను ఆదా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, తెలుగుయువత నాయకులు వేగినాటి శ్రీనివాస్, కాపునాయకులు తోటా మహేశ్ నాయుడు, పుల్లలచెరువు నాయకులు శెనగనారయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జునలతోపాటు కూటమినాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా నియోజకవర్గ 5 మండలాల టిడిపి అధ్యక్షుల ప్రమాణ స్వీకారం




**యర్రగొండపాలెం, నవంబరు 13 ,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 5మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకార మహోత్ససభ జిల్లా తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనీవాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిధిగా పాల్గొని ఐదు మండలాల అధ్యక్షుల పేర్లను ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చెయించారు. యర్రగొండపాలెం మండల అధ్యక్షుడిగా చిట్యాల వెంగల్ రెడ్డి, పుల్లలచెరువు అధ్యక్షులుగా పోట్ల గోవిందు, తిపురాంతకం అధ్యక్షులుగా మేకల వలరాజు యాదవ్, దోర్నాల అద్యక్షులుగా షేక్ మాబుబ్ బాష, పెద్దారావీడు మెట్టు శ్రీనీవాసరెడ్డిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని అన్నారు. ఎవరైతే పార్టీ అధికారంలో లేనప్పుడు నాతో పాటు ప్రజల్లో మమేకమై నడిచారో వాళ్ళకే అధ్యక్ష పదవులు వరించాయని అన్నారు. రానున్నా మూడునెలల కాలం స్దానిక సంస్దలకు ఎన్నికలు రాబోతున్నాయని ఆ ఎన్నికల్లో సత్తాచాటే నాయకులనే ఎన్నుకున్నామని పెర్కోన్నారు. గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉందని వైసీపీతో దోస్తీ కారణంగా పార్టీనష్టపోతుందని ఆలాంటి దోస్తీని వీడనాడి పార్టీ గెలుపుకోసం కృషిచెయలని పిలుపునిచ్చారు. వైసీపీకి చెందిన నాయకులు అక్కడక్కడ మనవారిని ఎక్కగొట్టి రేపు పంచాయితీ వీది తెచ్చుకుంటే చేస్తామని అశచూపిస్తున్నారని, మనం వారిట్రాప్‌లో పడితే నష్టపోవాడం ఖాయమని హితవు పలికారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు పార్టీలో అందరిని కలుపుకు పోవాలని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను కోరారు. కమ్మసామాజిక వర్గంలో బలమైన నాయకుడైన వేగినాటి కోటయ్య కూమారుడైన వేగినాటి శ్రీనీవాస్‌కు పార్టీలో సముచిత స్దానం కలిగేలా త్వరలో మంచి పదవి వరించ బోతున్నట్లు ఎరిక్షన్ బాబు ప్రకటించారు. వేదిక మీద అశీనులైన నాయకుల పేర్లను ఉచ్చరిస్తూ పలువురి పైన సైటర్లను వేయడంతో చాలా సేపు సభలో నవ్వులు పూశాయి. కార్యాలయంలో జనం కిక్కిరిసిపోవాడంతో కార్యాలయం బయట పెద్దపెద్ద ఎల్ఈడి స్క్రీన్లను ఎర్పాటు చేశారు. ముందుగా నూతన మండల అధ్యక్షులను ఆయన సత్కరించారు. అనంతరం పలుమండలలాల నాయకులు తమమండలానికి చెందిన అద్యక్షులను సత్కరించేందుకు దండలు శాలువలతో పోటీలు పడ్డారు. సన్మాన కార్యాక్రమం అనంతరం ఎరిక్షన్ బాబుకు దన్యావాదాలను తెలిపిన వారు పార్టీ అభివృద్ధికి కృషిచెస్తామని స్దానిక సంస్దల ఎన్నికలలో సర్పంచులు, యంపిటీసీలు, జడ్పీటిసీలు ఢంకా బజాయించడం ఖాయమని ప్రతిన భూనారు. వారితో పాటు క్లస్టర్ ఇంచార్జ్‌లు, వార్డు కమీటీలు ,బూత్ కమీటీలవారితో కూడ ప్రమాణ స్వీకారం చెయించారు, ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజక వర్గ మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ ,సత్యానారయణ గౌడ్, మాజీ యంపీపీ మంత్రునాయక్, పుల్లలల చెరువు నాయకులు శెనగ నారయణ రెడ్డి, బోగోలు సుబ్బారెడ్డి, పట్టణాద్యక్షులు మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, నవంబరు 13 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రొడ్డులో గురువారం నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా షేక్ ఆదామ్ పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి డాక్టర్ ఆదాంకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఆదాంను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, గిద్దలూరు మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, సీఐ సురేష్, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**కొమరోలు, నవంబరు 13 ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపల్ మందరోజ్ సులోచన అన్నారు. మండలంలోని రాజుపాలెం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రోజ్ సులోచన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోరని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రస్తుతం మహిళలు సైన్యంలో కూడా పనిచేస్తూ చాలా క్రియాశీలకంగా పదవులను అలంకరిస్తున్నారని మహిళలే విమానాలను, పెద్దపెద్ద పరిశ్రమలను నిర్వహిస్తూ మహిళా ప్రపంచానికి రోల్ మోడల్‌గా ఉన్నారన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిని రాబోవు రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పట్టుదలతో బాగా చదివి వివిధ రంగాల్లో రాణించాలని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్

**పొన్నలూరు, నవంబర్ 13 ,ప్రభాతవార్త**



మండలంలోని సుంకిరెడ్డిపాలెం గ్రామ ఎస్సీ కాలనీలోని రాములవారి గుడిలో నూతనంగా చేపట్టిన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు గురువారం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, పూజలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు వైఎస్సార్సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచ్ లెక్కల కృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, ఐటీ వింగ్ అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, నల్లపు అఖిల్, నూతలపాటి బాలమురళీ, నల్లపు మహేంద్ర, నల్లపు రాజశేఖర్, మాజీ సర్పంచ్ వరికూటి రామిరెడ్డి, జ్యేష్ట వేణు, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, ఇండ్ల శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంచడం కోసం

**- జిల్లా ఎస్పి హర్షవర్ధన్**

**దొనకొండ,నవంబర్ 13,ప్రభాతవార్త**




అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలలో సామాజిక ఆవగాహన తీసు కొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని ప్రకాశం జిల్లా జిల్లా ఎస్పి హర్షవర్ధన్ అన్నారు.ప్రకాశం జిల్లా దొనకొండ మండలంలో దొనకొండ పోలీస్ స్టేషన్‌ను నూతన ఎస్పిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి దొనకొండ పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు అనంతరం పాత పోలీస్ స్టేషన్ బిల్డింగు మరియు విస్తీర్ణం పోలీసులు యొక్క పనితీరు అడిగి తెలుసుకోవడం జరిగింది. అదే క్రమంలో ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ ప్రధానంగా జిల్లా పోలీస్ వ్యవస్థ బహిరంగ మద్యపానం, ట్రాఫిక్ ఆవగాహన వంటివాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని బహిరంగ ప్రదేశాల్లో ఎవరైన మద్యం తాగుతుంటే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా సిబ్బంది వ్యవహరించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై టీ.త్యాగరాజు గౌరవ వదనంతో స్వాగతం పలికారుఈకార్యక్రమంలో, దర్శి డిఎస్పి లక్ష్మీ ౖనారాయణ, సి.ఐ జి అస్సాన్ ,పొదిలి సర్కిల్ సిఐ రాజేష్ దొనకొండ ఎస్సై టీ త్యాగరాజు,పోలీస్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ కంపెనీకి ఏ1గ్లోబల్ కళాశాల విద్యార్థిని ఎంపిక

**మార్కాపురం,నవంబర్ 13,ప్రభాతవార్త**



అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన ఇన్ఫోసిస్ కంపెనీలో స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న డి.పల్లవి అసిస్టెంట్ సిస్టం ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు తనకు గురువారం ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. ఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని పల్లవి ను కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ మసూద్ అలీ బేగ్, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్, డిపార్ట్మెంట్ హెడ్ మహమ్మద్ రఫీ,డీన్ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన పల్లవి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కళాశాల ప్రాంగణంలో చక్కటి విద్యను అందించారని అందువల్లనే బహుళ జాతి కంపెనీ అయిన ఇన్ఫోసిస్‌లో తనకు గొప్ప అవకాశం లభించిందని దీంతో చాలా ఆనందంగా ఉన్నానని నాకు అన్ని విధాలుగా సహకరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్,ప్రిన్సిపాల్ , ట్రైనింగ్ ప్లేస్మెంట్ సిబ్బందికి పల్లవి కృతజ్ఞతలు తెలిపారు .

# రైలు క్రిందపడి మహిళ ఆత్మహత్యాయత్నం

**కంభం, నవంబరు 13 ప్రభాతవార్త**



రైలు క్రింద పడి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంభం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు కుటుంబ కలహాల నేపథ్యంలో అర్ధవీడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన ఓ మహిళ కంభం రైల్వే స్టేషన్‌లో రైలు కిందపడి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కాకర్ల గ్రామానికి చెందిన పద్మకు మూడు నెలల క్రిందట వివాహం జరిగింది. అయితే కుటుంబంలో వచ్చిన కలహాల నేపథ్యంలో గురువారం సాయంత్రం కంభం రైల్వే స్టేషన్‌కి అప్పుడే వచ్చిన రైలు కిందపడి ఆత్మహత్యాయత్నం చేయగా తీవ్ర గాయాలతో బయటపడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించినట్లు వారు తెలిపారు.

# కష్టపడిన ప్రతీ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది

**- ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం**


**గిద్దలూరు, నవంబరు 13, ప్రభాతవార్త**



కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు, అనుబంధ విభాగాలు, గ్రామ పార్టీ అధ్యక్షుల చేత ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అర్ధవీడు మండల పార్టీ అధ్యక్షులుగా బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొణతం రంగారెడ్డి, కంభం మండల పార్టీ అధ్యక్షులుగా తోట వెంకట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి మల్లిఖార్జున, బెస్తవారిపేట మండల పార్టీ అధ్యక్షులుగా సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుంటక నరసింహా యాదవ్, రాచర్ల మండల పార్టీ అధ్యక్షులుగా కటికే యోగనంద్, ప్రధాన కార్యదర్శిగా యాసం లక్ష్మరెడ్డి, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులుగా మార్తాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మినేని వెంకటేశ్వర్లు (గడికోట), గిద్దలూరు పట్టణ అధ్యక్షులుగా సయ్యద్ శానేశావలి, ప్రధాన కార్యదర్శిగా బొజ్జా రంగనాథ్, కొమరోలు మండల పార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గా బిజ్జాల తిరుమల రెడ్డి గార్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ గిద్దలూరు నియోజకవర్గంలో 25 సంవత్సరాల తర్వాత తెలుగుదేశం జెండా ఎగురవేయటంలో ప్రతీ ఒక్కరూ ఎంతో కృషి చేశారని కష్టపడిన ప్రతీ కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు. కూటమి పాలనలో బీసీ, ఎస్సి, మైనార్టీ, కాపు సోదరులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమం కూటమి పాలనలోనే సాధ్యమని గ్రామాల్లో అభివృద్ధి కేవలం కూటమి పాలనలోనే జరుగుతుందని, రాష్ట్రంలో అనుభవం ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం పెట్టుబడులతో పరుగులు పెడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకంలో (ఎల్ఎస్‌డిజిఎస్ - థీమ్) శిక్షణ కార్యక్రమం

**త్రిపురాంతకం, నవంబర్ 13,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన త్రిపురాతకంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజకుమార్ అధ్యక్షతన గురువారం మండల స్థాయి శిక్షణ (ఎల్ఎస్‌డిజిఎస్ -థీమ్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రతగా ఉంచాలని, గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి భాటలో నడవాలో తగిన సూచనలు, సలహాలు శిక్షణకు హాజరైన పంచాయతీ అభివృద్ధి అధికారులకు వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఫ్యూటీ ఎంపీడీఓ మురళి, ఏవో సాంబశివ, మండల కార్యాలయ సిబ్బంది, అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# కంభంలో దొంగల హల్‌చల్

## - 1.50 తులం బంగారు, రూ.6 వేల నగదు అపహరణ

**కంభం, నవంబరు 13, ప్రభాతవార్త**

కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌లో దొంగలు హల్‌చల్ చేశారు. భాగ్యనగర్‌లోని ఓ గృహంలో దొంగలు పడి ఒకటిన్నర తులం బంగారు నగలు, 6వేల నగదు అపహరించినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే ఆర్ లక్ష్మిరెడ్డి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం తన భార్య సత్యవతితో కలిసి ఇంటికి తాళం వేసిబందువుల ఇంటికి వెళ్ళగా దొంగలు అదే రోజు రాత్రి ఇంటి తాళం పగుల కొట్టి ఇంట్లో బీరువా లో దాచిన1.50 తులాలబంగారు నగలు మరియు రూ.6వేల నగదు ఆపరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పదివేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, నవంబరు 13, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అర్ధవీడు గ్రామానికి చెందిన షేక్ ఖమీమ్‌కు రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఖమీమ్ తన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వారికీ ఆర్థిక సహాయం అందించారు.అలాగే వారికీ మెరుగైన వైద్యం అందించాలని హైదరాబాద్‌లోని బసవతారకం వైద్యాశాలకు సిఫారసు చేశారు. తక్షణమే స్పందించి తమకు భరోసానిచ్చిన ఎమ్మెల్యేకి ఖమీమ్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## 15 16 తేదీలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

### - రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

**అద్దంకి , నవంబరు 14, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈనెల 15 16 తేదీలో జరగనున్న మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గురువారం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు అద్దంకి మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, అద్దంకి మున్సిపాలిటీ వర్కర్స్ కార్యదర్శి ఉసురుపాటి సామ్యూల్. కమిటీ,సభ్యులు డి వీరయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జర్నలిస్టు వెంకు మృతి - పలువురు నివాళి

**అద్దంకి నవంబర్ 13, ప్రభతవార్త**



అద్దంకిలో దీర్ఘకాలంగా ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ జర్నలిస్టుగా రామకూరు వెంకటేశ్వరరావు(వెంకు) పనిచేశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతున్నారు. గురువారం వైద్యశాలలో మృతిచెండడంతో పార్థివదేహాన్ని అద్దంకిలోని ఆయన స్వగృహానికి తరలించారు. ఆయన మృతిపట్ల పలువురు జర్నలిస్టులు, పట్టణానికి వివిధ సాంస్కృతిక సంఘాల నేతలు, రిటైర్డు ఉద్యోగుల నేతలు, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నివాళులర్పించారు.

## తుఫాన్‌తో దెబ్బతిన్న రోడ్లకు, వంతెనలకు మరమత్తులు

**అద్దంకి నవంబర్ 13, ప్రభతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావంతో అద్దంకి మండలంలోని మోదేపల్లి,పెరాయపాలెం గ్రామాల మధ్యరహదారులు,వంతెనలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి.ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే అధికారులను మరమ్మతులు ఆదేశించారు .సంబంధిత పనులను అధికారులు మంత్రి ఆదేశాలతో త్వరితగతిన పూర్తి చేయించారు.మంత్రి మార్గదర్శకత్వంలో సంబంధిత శాఖాధికారులు అత్యవసర చర్యలు తీసుకుని రహదారి రవాణా సౌకర్యాలను పునరుద్ధరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల టిడిపి కార్యవర్గ బాధ్యతలు స్వీకరణ

**కొరిశపాడు, నవంబర్ 12, ప్రభతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనలతో నూతనంగా ఎన్నిక కాబడిన కొరిశపాడు మండల,గ్రామ,క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం మేదరమెట్లలోని సాయి కళ్యాణ మండపం గురువారం జరిగింది,ఈ కార్యక్రమానికి మండల పరిశీలకులుగా జి.తారక రామారావు హాజరై ఆయా సభ్యులచే బాధ్యతల ప్రమాణస్వీకారం చేయించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో వరల్డ్ దయ దినోత్సవం



**అద్దంకి నవంబర్ 13, ప్రభతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో వరల్డ్ దయ దినోత్సవ కార్యక్రమాన్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్ల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు బ్రెడ్, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు,సెక్రటరీ అళహరి హరి ప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, షేక్ అంజాద్ భాష, గూడా లక్ష్మిరెడ్డి,నరసింహారావు, ఊటుకూరి రామకోటేశ్వరావు, ఖాజావలి, లేవి ప్రసాద్, శ్రీనివాసాయ, తదితరులు పాల్గొన్నారు.

## థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్‌పై శిక్షణ కార్యక్రమం

**జె పంగులూరు, నవంబర్ 13, ప్రభతవార్త**



గ్రామాలను పచ్చదనంతోను పరిశుభ్రంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఎంపీడీవో కె. స్వరూపారాణి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కార్యక్రమము క్రింద థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్ పై జె.పంగులూరు మండల స్థాయిలో పంచాయితీ కార్యదర్శులకు, సర్పంచ్ లకు మరియు ఉప సర్పంచ్ లకు 1రోజు శిక్షణా కార్యక్రమాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత పూజ్య బాపూజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలువేశారు. ఎంపీడీవో కె. స్వరూప రాణి మాట్లాడుతూ అన్ని గ్రామాలను పచ్చదనంతో పరిశుభ్రతగా ఉంచాలని, గ్రామ పంచాయితీలు అభివృద్ధి బాటలో ఎలా పయనించాలో వివరించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ యం.పి.డి.ఓ. కె.సుమంత్ , మండల పరిషత్ కృషి ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి,రిసోర్స్ పర్సన్ బి.రాంబాబు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 15న శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో సుదర్శన హోమం

**రాచర్ల, నవంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని జెపి చెరువు సమీపంలోగల శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో ఈనెల 15వ తేదీ శనివారం సుదర్శన హోమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అలాగే శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని భక్తులు ప్రత్యేక పూజల్లో విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా బివికె జన్మదిన వేడుకలు

### - బివికెకి పలువురు అభినందనలు

**అద్దంకి నవంబర్ 13, ప్రభతవార్త**





అద్దంకి పట్టణంలోని బాలాజీ ట్రెడర్స్ అధినేత, రోటరీ సభ్యులు బి.వి. కృష్ణారెడ్డి (బివికె) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అద్దంకి రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారితోపాటు బివికె మిత్రులు, పలువురు వ్యాపార ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొన్ని బివికెకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బివికె స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పలువురు హాజరై ఆయనను దుశాలువాతో, పూలమాలలతో సత్కరించి, బోకేలు అందజేసి, ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలతో అభినందనలు తెలియజేశారు. అనంతరం బివికె ప్రత్యేక ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు.

## అద్దంకిలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు

### - నేటి నుండి ప్రారంభం - 20 వరకు నిర్వహణ

**అద్దంకి నవంబర్ 13, ప్రభతవార్త**



ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ వారోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమై ఈనెల 20వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక బంగాళా రోడ్డులో గల గ్రంథాలయం వద్ద ఈ వారోత్సవాల నిర్వహణ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారి సిహెచ్ ఎల్వి వసుంధరా దేవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వారం రోజులపాటు గ్రంథాలయాల్లో జరిగే వారోత్సవాలు లో విద్యార్థిని విద్యార్థులు, పుస్తక పఠన ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. విధ్వాన్ జ్యోతి చంద్రమోళి, మన్నం త్రిమూర్తులు, గాడేపల్లి దివాకర్ దత్తు తదితరులు మాట్లాడుతూ అద్దంకిలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం కొరకు స్థలము విషయములో మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ చొరవతో 10 సెంట్లు మంజూరు అయ్యిందని, అందుకు కృషి చేసిన వారిలో మన్నం త్రిమూర్తులు ముఖ్యులని నూతన గ్రంథాలయ భవనము నిర్మాణం, త్వరలో మొదలయ్యే విధంగా మంత్రివర్యులు చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారిని సిహెచ్ ఎల్వి వసుంధర దేవి, రిటైర్ లైబ్రేరియన్ సిహెచ్ సుగుణ రావు, రోటరీ సెక్రటరీ అళహరి హరిబాబు, తాళ్లూరి బాబురావు, బాబు, ఆంటోనీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఏ.ఏ కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి

**జె పంగులూరు, నవంబర్ 13, ప్రభతవార్త**



కల్లంవారి పాలెం, చిన్నమల్లవరం గ్రామాలకు వీఏఏగా విధి నిర్వహిస్తూ నాయకులతోను, ప్రజలతోను మన మన్ననలు పొందుతూ వెరీ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న కొప్పులు కోటేశ్వరరావు మృతి చెందటం తీరని లోటుని తహశీల్దార్ పి. సింగారం అన్నారు. మండలంలోని కల్లంవారి పాలెం, చిన్నమల్లవరం గ్రామాలకు వి.ఏ.ఏ.గా విధులు నిర్వహిస్తున్న కొప్పోలు కోటేశ్వరరావు (58) తండ్రి పోతురాజు గత కొంతకాలంగా కిడ్నీ సమస్య తో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మండల తాసిల్దార్ పి.సింగారావు గురువారం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతిని భార్య వెంకట శేషమును మృతికి గల వివరాలు అడిగి తెలుసుకుని మట్టి ఖర్చులకు 10000 రూపాయలు నగదును అందించి కుటుంబ సభ్యులతో ఓదార్చారు. మృతుడు కొప్పోలు కోటేశ్వరరావుకు కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తె నాగవల్లి ఉన్నారు. ప్రభుత్వం తరఫున రావలసిన నగదును త్వరితిగతిన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి అర్జున్, ఆర్. ఐ.శ్వేత, వీఆర్వో బుల్లియ, సహచర వి.ఏ. ఏ లు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

### నాగులుప్పలపాడు శాఖా గ్రంధాలయంలో వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**నాగులుప్పలపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14నుండి 20వరకు జరగనున్న గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాల వివరాలతో కూడిన గోడ పత్రికను మండల విద్యాశాఖాధికారి టి.రవికుమార్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మండా కుమారి, వారి సిబ్బంది గురువారం ఆవిష్కరించారు. సందర్భంగా టి.రవికుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి పునాదులు, పుస్తక పఠనం విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచి, జ్ఞానాన్ని విస్తరింపచేస్తుందని అన్నారు. వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖణ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పఠన ప్రోత్సాహక ఉపన్యాసాలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకుడు ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోట్ల గోవిందు అనే నేను..

### - నమ్మకంతో పదవి ఇచ్చినందుకు అభివృద్ధికై కృషి చేస్తా

### - అధ్యక్షునిగా ఎన్నికైన గోవిందును సన్మానించిన పలువురు సీనియర్ నాయకులు

**పుల్లలచెరువు, నవంబర్ 13, ప్రభాతవార్త**





పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షునిగా ఐటీవరం గ్రామానికి చెందిన పోట్ల గోవిందు గురువారం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో పదవీ గురువారం బాధ్యతలను కార్యకర్తల కేరింతల నడుమ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ టీడీపీ నాయకత్వం తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానన్నారు. ప్రధానంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటు పడతానన్నారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఉద్వేగంగా అన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై నమ్మకం ఉంచి, అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు సీనియర్ నాయకులు గోవిందుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణా కార్యక్రమం

**జరుగుమల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**




జరుగుమల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్ నందు ఐఎస్‌డీజీఎస్ థీమ్స్ 5 అయినటువంటి క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ అభివృద్ధి అధికారుల(పంచాయతీ కార్యదర్శులు)కు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరు శిక్షణా కార్యక్రమంను ఉద్దేశించి ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీవీ కామేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని, పర్యావరణాన్ని రక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, గ్రామాలలో మంచినీరు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని, తడి, పొడి చెత్తను సక్రమంగా వేరు చేసి సేకరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి బీవీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ ను కలిసిన అశోక్ రెడ్డి

**తాళ్లూరు, నవంబర్13,ప్రభాతవార్త**



వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పార్టీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు కైపు అశోక్ రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గొట్టిపాటి లక్ష్మి

**తాళ్లూరు, నవంబర్ 13,ప్రభాతవార్త**




వైస్ ఎంపీపీ ఐ వెంకటేశ్వర రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రమాదేవి దంపతులు వైసీపీని వీడి 30 కుటుంబాలతో టీడీపీలో చేరారు. ఆయనతోపాటు అతని అనుచరులకు దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం దర్శిలోని కళ్యాణ్ మండపంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి దంపతులు, అనుచరులు వైసీపీని వీడి టీడీపీ లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు మానం రమేష్ బాబు, గొల్లపూడి వేణుబాబు,రాచ కొండ వెంకట్రావు, గొంది రమణారెడ్డి (సమర), కైపు రామ కోటిరెడ్డి,నవులూరి విద్యా సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ హర్షవర్ధనరాజు

**తాళ్లూరు, నవంబరు 13,ప్రభాతవార్త**



పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజల ఫిర్యాదు లను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధనరాజు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ముందుగా సిబ్బందిని మండలంలోని సమస్యలు, వారి పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాయని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ అధికారులు స్టేషన్ పరిధిలో ఉన్న కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ రామారావు, ఎస్ఐ ఎస్ మల్లికార్జునరావు, సిబ్బంది ఉన్నారు

## గిరిజన యువకుని మృతి కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

### - యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్

**పెద్దదోర్నాల, నవంబర్ 13, ప్రభాతవార్త**




పెద్దదోర్నాల మండలం నందిగూడెంకు చెందిన గిరిజన యువకుడు ఆర్తి నాగులు మొక్కజొన్న పంట చేను రక్షణ కోసం వేసిన విద్యుత్ కంచె తీగలు తగిలి కరెంట్ షాక్‌తో మృతి చెందినది విధితమే. ఇందుకు కారణమైన చిలకచర్ల గ్రామానికి చెందిన పర్షపోగు ఏసులు, పర్శపోగు దానియేలు లను బుధవారం అరెస్టు చేసినట్లు యర్రగొండపాలెం సీఐ అజయ్‌కుమార్, ఎస్సై వి.మహేష్ తెలిపారు. యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు నందిగూడెంకు చెందిన ఆర్తి నాగులు పక్షులు కొట్టడానికి వెళ్లి పొలం చుట్టు అమర్చిన కరెంటు కంచెను తగిలి కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం పురుగులు పట్టడంతో విషయం తెలుసుకున్న కౌలు రైతులు ఏసులు, దానియేలు, మృతుని బంధువులకు కానీ, పోలీసులకు కాని సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని పొలంలో పూడ్చాడు. అయితే పూడ్చిన మృదేహం దుర్వాసన రావడంతో గుర్తించిన బంధువులు వీఆర్వో వెంకట చెన్నయ్యకు సమాచారం అందించగా వీఆర్వో వెంకట చెన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. పర్శపోగు ఏసులు, దానియేలును అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ పందులు, పశువులు, వన్యప్రాణులు, వస్తాయని పంట పొలాలకు విద్యుత్ కంచ వేయరాదని, పొలం చుట్టూ విద్యుత్ తీగల అమర్చడం లేదా విద్యుత్ కంచె వేయడం నేరమని, మనుషులకు కూడా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ పొలాల చుట్టూ కరెంటు కంచె వేయకూడదని, నిబంధనలు ముల్లంగించిన రైతులపై కూడా కేసులునమోదు చేసి అరెస్టు చేస్తామని సీఐ అజయ్ కుమార్ హెచ్చరించారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా రెండోసారి సానికొమ్ము తిరుపతిరెడ్డి ఎన్నిక

**హనుమంతునిపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త**





మరోసారి హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షుడిగా సానికొమ్ము తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కనిగిరి పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ నియోజకవర్గ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సానికొమ్ము తిరుపతిరెడ్డి హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షుడిగా రెండవ సారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలో తమ వంతు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో మరోసారి మండల అధ్యక్షుడిగా పదవి అప్పగించినందుకు గాను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతూ మండలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ కార్యకర్తలకి అండగా ఉంటూ నాపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తూ పార్టీ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేటీకరణ ప్రయత్నాలను ప్రజల మద్దతుతో అడ్డుకుంటాం

### - మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**మార్కాపురం, నవంబరు 13, ప్రభాతవార్త**




ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం పాల్గొన్నారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, పట్టణ, వార్డు ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం మరియు నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే కావాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను ప్రజల మద్దతుతో అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యాదవ వనభోజన మహోత్సవానికి ఆహ్వానం

### - ఎర్రగొండపాలెం యాదవ నాయకులను కలిసిన కాటమరాజు స్వామి దేవస్థాన ప్రతినిధులు

**పెద్దారవీడు, నవంబర్ 13, ప్రభాతవార్త**



శ్రీ వేణుతల కాటమరాజు స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం జరగనున్న జిల్లా యాదవ వనభోజన మహోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం పట్టణ, మండల యాదవ నాయకులను దేవస్థానం ప్రతినిధులు కలిసి ఆహ్వానించారు. ఈ మహోత్సవం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని దేవస్థానం అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య బాధ్యులు పిఎల్‌పి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాసరావు, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి డైరెక్టర్ నక్క శ్రీను యాదవ్, జిల్లా బీసీ విభాగం కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య యాదవ్, యాదవ సింగిల్ విండో అధ్యక్షులు యాపర్తి వీరయ్య యాదవ్, గుమ్మా ఎల్లయ్య యాదవ్, నల్లగాటి ఆత్మ యాదవ్, బట్టబోతుల లక్ష్మయ్య యాదవ్, నల్లగాటి వెంకట్రావు యాదవ్, నల్లగాటి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ వనభోజన మహోత్సవం విజయవంతం కావాలనే ఆకాంక్షను అందరూ వ్యక్తం చేశారు.

8_8.qxd 11/13/2025 11:53 PM Page 1



## నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కనిగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త**
కనిగిరి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని గ్రంథపాలకుడు అష్రాఫ్ షరీఫ్ గురువారం ఒ ప్రకటనలో నవంబర్ 14నుంచి 20వ తేదీ వరకు వివిధ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు అష్రాఫ్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న బాలల దినోత్సవం, ప్రారంభోత్సవ కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులపై ప్రసంగాలు, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్రీడల పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పోటీలు, 20న వారోత్సవ ముగింపు కార్యక్రమం, విజేతలకు బహుమతుల ప్రదానం జరుగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, మహిళలు, పుస్తక ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని గ్రంథపాలకుడు అష్రాఫ్ షరీఫ్ పిలుపునిచ్చారు.

## ఆర్‌డబ్ల్యూఎస్, హెల్త్ శాఖలపై కలెక్టర్ రాజాబాబు ఆగ్రహం

- బహిరంగ మల విసర్జన సరికాదు
- ప్రజలందరూ మరుగుదొడ్లు వినియోగించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త**
వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. బహిరంగ మలవిసర్జన ఎంతమాత్రం సరికాదని హెచ్చరిస్తూ, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు. కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం కనిగిరి మండలం బడుగులేరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జీవిత 9 మందికి కార్యక్రమం రావడంతో కలెక్టర్, ఎమ్మెల్యే తాగునీటి వనరులు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. బోరు నీటిలో కలుషితం గుర్తించడంతో అధికారులు బోరు ద్వారా నీటి సరఫరాను నిలిపివేసి, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం. పురుషులు బహిరంగ మలవిసర్జన మానేసి మరుగుదొడ్లు వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పరిసరాల అపరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయి.ఇది సమాజానికి ముప్పు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లు, ఇళ్ల స్థలాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

**విద్యార్థుల భోజనంపై కలెక్టర్ అసంతృప్తి - వంట మనిషిని తొలగించాలని ఆదేశం :**
తరువాత కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. చిన్నారుల ఆరోగ్య రికార్డులను పరిశీలించి వారికి అందిస్తున్న ఆహారం, బరువు, ఎత్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ అన్నం సరిగ్గా ఉడకకపోవడాన్ని గమనించారు. విద్యార్థులు కూడా అదే విషయంపై ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ అధికారులను గట్టిగా మందలించి సంబంధిత వంట మనిషిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆహార నాణ్యతపై నిర్లక్ష్యం చేస్తే సహించేదేలేదు. మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలి అని ఆయన హెచ్చరించారు. టీచర్లు విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

**రూ.13 లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన :**
తరువాత కలెక్టర్, ఎమ్మెల్యే నందనమారెళ్ల గ్రామంలోని బాలకోటేశ్వరపురంలో రూ.13లక్షల వ్యయంతో రూ.20వేల లీటర్ల సామర్థ్యమున్న ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇది జలజీవన్ మిషన్లో భాగంగా రెండు సంవత్సరాల్లో పూర్తి కానుంది. గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లు, ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి స్థానికులు చేసిన విజ్ఞప్తి త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్ కుమార్, డీపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు షేక్ బుడే సాహెబ్, గుంటూరి వెంకటేశ్వర్లు, కొండా కృష్ణారెడ్డి, బజాజ్ ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రూపులు వద్దు.. ఐక్యతతో ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త**
గ్రామాల్లో గ్రూపులు కట్టే విభజనలు సృష్టించకూడదని, ఐక్యతతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం అమరావతి మైదానంలో జరిగిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు రాని వారు అసంతృప్తి చెందవద్దు. తెలుగుదేశం పార్టీ ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఎంపిక చేసిన వారిని ఎంపిక చేశారని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ నాయకులు, గ్రామాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో గ్రూపులు కట్టవద్దు, గ్రూపులకు నేను వ్యతిరేకిని, అందరూ ఐక్యమత్యంగా పని చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఫిరోజ్, కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఇంద్రభూపాల్‌రెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, బొబ్బరి రమేష్, అమీర్ బాబు, బి.వెంకటాద్రి, కొల్లూరు శ్రీనివాసులు, కొలికల్ల మారుతి, బొగ్గవల్లి సద్దుర, బుల్లా బాలబాబు, రహ్మాన్, అద్దాల రవి, గుడిపాటి ఖాదర్, యువరాజ్, షేక్ అష్రాఫ్, తమ్మినేని వెంకటరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి వైసీపీ బృందం



**కనిగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, మున్సిపల్ విభాగం అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, మాదాల వెంకట సుబ్బారావు, తడికమల్ల వెంకటేశ్వర్లు, దర్శి వెంకట సుబ్రహ్మణ్యం, రాచర్ల వెంకట నరేష్ కుమార్, సురేష్‌రెడ్డి, అన్నపురెడ్డి, తిరుపతిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, బలసాని యోహోషువ, గూడూరి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి నాగార్జున



**సంతనూతలపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త**
తాడేపల్లిలో గురువారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మేరుగ నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 12న బుధవారం నాడు సంతనూతలపాడులో నియోజకవర్గ స్థాయిలోమెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ర్యాలీని విజయవంతంగా భారీ స్థాయిలో చేపట్టినట్లు మాజీ మంత్రి నాగార్జున, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా వివరించాఉ. సంతనూతలపాడు కేంద్రంలో చేపట్టిన నిరసన ర్యాలీ విజయవంతం అయినందుకు ముఖ్యంగా మాజీ మంత్రి నాగార్జునను, వైసీపీ నేతలను మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సంతనూతలపాడులో జరిగిన వైసీపీ నిరసన ర్యాలీ విజయవంతం అయినందుకు కూటమి ప్రభుత్వం ఓర్చుకోలేక పోలీసులచే తప్పుడు కేసులు పెట్టించారని మాజీ మంత్రి నాగార్జున ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. ప్రశాంతంగా ఘనంగా జరిగిన నిరసన ర్యాలీ పట్ల కూటమి ప్రభుత్వం పోలీసులచే తప్పుడు కేసులు పెట్టించడంపై భయపడే ప్రసక్తి లేదని మాజీ మంత్రి నాగార్జున ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీరు

- కలెక్టర్ రాజాబాబు కమ్మవారిపల్లె,దిరిశవంచ పర్యటించిన కలెక్టర్
- ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి




**కనిగిరి, నవంబర్ 13,ప్రభాతవార్త**
కనిగిరి మండలం కమ్మవారిపల్లె, దిరిశవంచ గ్రామాలకు సాగర్ నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలను గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటిని వినియోగిస్తున్నప్పటికీ, అన్నం వండటానికి ఇంకా బోరు నీటినే ఉపయోగిస్తున్నారని తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి ట్యాంకర్ల ద్వారా పూర్తిస్థాయి మంచినీటి సరఫరా ప్రారంభించాలంటూ అధికారులను ఆదేశించారు. రామతీర్థం నుంచి కూడా నీటిని సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఫ్లోరైడ్ తీవ్రతపై తక్షణ నివేదిక ఇవ్వాలని డిఎంహెచ్వో వెంకటేశ్వర్లును ఆదేశించారు.ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు మురుగునీటి సమస్య పరిష్కారం కోసం మ్యాజిక్ డ్రైనేజీల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు."ఇది తాగునీరు కాదు!" – పాఠశాల బోరు నీటిపై కలెక్టర్ ఆగ్రహంఅనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులు ఫ్లోరైడ్ కలిగిన బోరు నీటినే తాగుతున్నారని తెలిసి ప్రధానోపాధ్యాయునిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."ఇది తాగునీరు కాదు" అని బోరు వద్ద బోర్డు పెట్టాలని ఆదేశించారు. సమీప ఆర్వో ప్లాంట్ నుంచి విద్యార్థులకు మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. బోరు నీటిని కేవలం పాత్రలు కడుక్కోవడానికి మాత్రమే వినియోగించాలన్నారు.ఫ్లోరైడ్ నీటివల్ల కలిగే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు స్వయంగా కలెక్టర్, ఎమ్మెల్యే వివరించారు. తరగతి గదిలోనే నీటి నమూనా పరీక్ష చేసి దాని ప్రమాదకరతను చూపించారు. ఇకపై బోరు నీటిని తాగితే కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్‌కుమార్, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా విభాగ అధికారులు, ఎంపీపీ దొంతలూరి ప్రకాశం, సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన దద్దాల



**కనిగిరి, నవంబర్ 13,ప్రభాతవార్త**
ప్రస్తుత రాజకీయాలపై చర్చైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ మంత్రివర్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ను తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న కార్యకలాపాలపై ఇద్దరూ చర్చించారు.దద్దాల నారాయణ యాదవ్ అనిల్ కుమార్ యాదవ్‌కు స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. పార్టీ బలపరిచే దిశగా సమిష్టిగా ముందుకు సాగాలని అభిప్రాయ వ్యక్తం చేశారని తెలిసింది.

## మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి దంపతులు



**కనిగిరి, నవంబర్ 13,ప్రభాతవార్త**
నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చాంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలో కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ సమక్షంలో పార్టీ కార్యకలాపాలు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై వారు జగన్‌తో చర్చించారు.కనిగిరి ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులు, మహిళా సాధికారత కార్యక్రమాల గురించి పులి శాంతి వివరించగా, వాటిపై జగన్ ప్రత్యేకంగా స్పందించినట్లు సమాచారం.

### పెన్కక్ సిలాట్ రాష్ట్రస్థాయి లీగ్‌లో ప్రకాశం జిల్లా ఆడపిల్లల ఘనవిజయం

- ప్రతిభతో మెరిసిన విద్యార్థినులు



**దర్శి,నవంబర్ 13,ప్రభాతవార్త**
కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ మరియు SAI (Sports Authority of India) ఆధ్వర్యంలో నిర్వహించిన తిలీల్దీగితి – Khelo India Pencak Silat State Level League 202526 పోటీల్లో ప్రకాశం జిల్లాకు చెందిన 15 మంది ఆడపిల్లలు అద్భుత విజయాలు సాధించి, జిల్లాకు గౌరవం తెచ్చిపెట్టారు. విజేతల వివరాలు స్వర్ణ పతక విజేతలు: మాన్స్వి, తీక్షి క, అనిషా, దీప్షిక, రుచితా!!! రజత పతక విజేతలు: హర్షిత, మహ్విష్ కాంస్య పతక విజేతలు: జస్విత రెడ్డి, గుణశ్రీ, దన్వి శ్రీ ఈ పోటీల్లో ఒంగోలు పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు.వీరి విజయానికి ప్రేరణగా నిలిచిన ప్రకాశం జిల్లా పెన్కక్ సిలాట్ అసోసియేషన్ కోచ్‌లు జు. ముని శేఖర్ రెడ్డి మరియు K. ప్రేమ్ కుమార్, అలాగే అసోసియేషన్ సభ్యుల కృషి, శిక్షణా కార్యక్రమాలు, కోర్సులు, నిరంతర ప్రోత్సాహం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయి.డాక్టర్ ఐ. దేవి ప్రసాద్, ఫిజికల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, రీ. దుర్గ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సీరికల్చర్ (రిటైర్డ్), Sk. షరీఫా, భాష్యం స్కూల్ (ఆర్పీ బ్రాంచ్, ఒంగోలు) ప్రిన్సిపల్,మరియు రిది బాబు, హైకోర్టు అడ్వకేట్, కోచ్‌లు జు. ముని శేఖర్ రెడ్డి,రీ. ప్రేమ్ కుమార్, మరియు అసోసియేషన్ సభ్యులతో కలిశారు.

## పరిశుభ్రత, పచ్చదనంపై ప్రత్యేక శిక్షణ



**సంతనూతలపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త**
పరిశుభ్రత, పచ్చదనం, కలుషితం లేని తాగునీరు తదితరరంగాపై గురువారం నాడు సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సహజ వనరులను కాపాడుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల్లో సుస్థిర అభివృద్ధికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా క్లీన్ అండ్ గ్రీన్ అభివృద్ధి చెందాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణఖు ముమ్మరంగా మొక్కలు నాటాలన్నారు. మైనంపాడు పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్ రిసోర్స్ పర్సన్ గా వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అరుణ కుమారి, మండల పరిషత్ ఏవో శారద, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు జాగర్లమూడి గౌతమి, నాదెళ్ల మల్లయ్య, బొద్దు రామారావు, డి.రమణ, ఉప సర్పంచ్ జి.సుబ్బారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన వేమ అలేఖ్య



**దర్శి,నవంబర్ 13,ప్రభాతవార్త**
దర్శి పట్టణానికి చెందిన వేమ వెంకట సుబ్బారావు కుమార్తె వేమ అలేఖ్య ఎండి జనరల్ మెడిసిన్‌లో తెలంగాణలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన అలేఖ్యకి దర్శి పట్టణంలోని బంధుమిత్రులు మరియు పలువురు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అలేఖ్య తల్లిదండ్రులు ఎంతటి ర్యాంకు సాధించిన అలేఖ్యకి మరియు చదువు చెప్పిన ఉపాధ్యాయులకి కాలేజీ యాజమాన్యానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అలేఖ్య బంధుమిత్రులు టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు వేమ శోభారాణి కూడా అభినందనలు తెలిపారు .

## దర్శి , ముండ్లమూరు , తాళ్ళూరు పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**దర్శి,నవంబర్ 13,ప్రభాతవార్త**
దర్శిలోని పోలీస్‌సబ్ డివిజన్ కార్యాలయం, దర్శి, ముండ్లమూరు మరియు తాళ్ళూరు పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి జిల్లా ఎస్పీ గారుప్రజలు, వాహనదారులు రోడ్డు మరియు ట్రాఫిక్ నియమాలను పాటించండి... రోడ్డు ప్రమాదాల బారిన పడకండి: జిల్లా ఎస్పీ గారునేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలిమహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండిప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ .సాధారణ తనిఖీల్లో భాగంగా దర్శి డీఎస్పీ కార్యాలయాన్ని, దర్శి, ముండ్లమూరు మరియు తాళ్ళూరు పోలీసు స్టేషన్ లను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు మరియు శాంతి భద్రతల అంశాలపై దర్శి దీఎశి తో క్షుణ్ణంగా చర్చించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ గారు ఆదేశించారు. దర్శి, ముండ్లమూరు మరియు తాళ్లూరు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్ల యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్‌ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డ్ లను పరిశీలించి, నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్‌ల యొక్క నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు ట్రాఫిక్ మరియు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నియమాలను కచ్చితంగా పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, ఇరువైపులా చూసి ముందుకు సాగాలని, అతి వేగంగా వెళ్లరాదని, మద్యం సేవించి వాహనం నడపకూడదు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడిపితే, ఎదుటివారు కూడా సురక్షితంగా ప్రయాణిస్తారు. మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తోందని ప్రజలు, వాహనదారులకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, అనుమానితులను తనిఖీచేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, వాటిని గ్రామ, మునిసిపాలిటీ, పలు శాఖల సిబ్బంది సహకారంతో శుభ్రపరచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు తగ్గాయని తెలిపారు. మహిళల భద్రత విషయంలో పలు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అత్యవసర సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగలిగితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమ శిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధు లు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.జిల్లా ఎస్పీ గారి వెంట దర్శి డిఎస్పి లక్ష్మీ నారాయణ, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సీఐ జి.అసాం, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు, దర్శి మురళి, ముండ్లమూరు ఎస్సై కమలాకర్, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున ఉన్నారు.

### శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి గుడికి లక్ష విరాళం అందజేసిన బూచేపల్లి



**ముండ్లమూరు,నవంబర్ 13,ప్రభాతవార్త**
మండలంలోని పులిపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి ఆవు నిర్మాణానికి లక్ష రూపాయల నగదునీ విరాళాలంగా అందజేసిన దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా పులిపాడు గ్రామంలో నేడు రేపు ఎల్లుండి మూడు రోజులు పాటు శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అందజేయడం పట్ల పులిపాడు గ్రామస్తులు బూచేపల్లికి అభినందనలు తెలియజేశారు. అనంతరం వైసీపీ నాయకులు చేతుల మీదగా నగదని గుడికి సంబంధించిన వ్యక్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిపాడు గ్రామం వైసిపి నాయకులు పాల్గొన్నారు .

### పూసల తిరుపతమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం



**దర్శి,నవంబర్ 13,ప్రభాతవార్త**
దర్శి వాస్తవ్యులు పూసల తిరుపతమ్మ వర్ధంతి సందర్భంగా దర్శి శ్రీ శిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానము పండ్లు మిఠాయిలు పంచడం జరిగింది ఈ కార్యక్రమం లో నిర్వహించిన వారు కుటుంబ భర్త పూసల సంజీవయ్య కుమారులు కోడలు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎంపీడీవో ఈశ్వరమ్మ



**కొనకనమిట్ల, నవంబర్ 13, ప్రభాతవార్త**
గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతపై సర్పంచ్‌లు గ్రామ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదో పది అయిన క్లీన్, గ్రీన్ లక్ష్యం సాధించటలో లక్ష్యాలను నిర్ధేశించు కోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీదేవి వివిధ అంశాలపై మాట్లాడారు. రిసోర్సు పర్సన్‌గా నాగంపల్లి పంచాయతీ కార్యదర్శి తిరుపతి శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.శిక్షణ ప్రారంభానికి ముందు మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కొనకనమిట్ల పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**కొనకనమిట్ల, నవంబర్ 13, ప్రభాతవార్త**
కొనకనమిట్ల పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు గురువారం తనిఖీ నిర్వహించారు. లాకప్, కంప్యూటర్ గదులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఆవరణ ప్రాంతం సుందరంగా తీర్చిదిద్దడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై శ్రీకాంత్‌కు సూచించారు. సీసీ కెమెరాలు మరమ్మత్తులకు గురైతే వెంటనే చేయించాలన్నారు. స్టేషన్లో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విలేకర్లను అడిగారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వీరితో పాటు దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, పొదిలి సీఐ రాజేష్ కుమార్‌లు ఉన్నారు.




# నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

## ఎంపి అపరాజితా సారంగి నేతృత్వంలో 31మందితో కమిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** రాజకీయాల్లోకి నేర చరిత్ర కలిగిన వారికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళంకిత మంత్రుల తొలగింపు కోసం పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఎవరైనా సరే తీవ్రమైన నేరపూరిత కేసుల్లో నెల రోజులు అనగా వరుసగా 30 రోజులు జైల్లో గడుపుతున్న వారిని తొలిగించేందుకు ఈ బిల్లును తీసుకు వచ్చింది. ఈక్రమంలో ఈ బిల్లును సమీక్షించేందుకు ఽతాను లోక్‌సభ సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని బుధవారం నాడు ఏర్పాటు చేసింది. దీనికి బీజేపీ మహిళా ఎంపి అపరాజితా సారంగి సారథ్యం వహిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తీవ్రమైన నేరాల్లో జైల్లో ఉన్న వారిని పదవులు నుంచి తొలగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు కిందకు వస్తుంది. దీనితో పాటు కేంద్రం మరో రెండు బిల్లులను కూడా చేసింది. అవి జమ్మూ, కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు-2025, కేంద్ర పాలిత ప్రభుత్వాల(సవరణ)బిల్లు- 2025లను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లులను సమీక్షించేందుకు గాను లోక్‌సభ జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసింది. దీనిలో మొత్తంగా 31 మంది సభ్యులు ఉన్నట్లు లోక్‌సభ బుధవారం ప్రకటించింది. అయితే ప్రతిపక్ష పార్టీలు ఈ కమిటీని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడమే కాక బహిష్కరించాయి కూడా. నలుగురు విపక్ష పార్టీల సభ్యులకు కమిటీలో చోటు కల్పించారు. ఈ మొత్తం 31 మంది సభ్యుల్లో ఒక నామినేట్ సభ్యుడు సహా కాషాయ పార్టీ నుంచి 15 మంది ఉన్నారు. అలానే ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల నుంచి 11 మందికి అవకాశం ఇచ్చారు. మిగిలిన సభ్యులను ప్రతిపక్ష పార్టీల నుంచి తీసుకున్నారు. వీరిలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, వైసీసీ నుంచి నిరంజన్ రెడ్డి, అకాలీదళ్ పార్టీ నుంచి హర్‌సిమ్రత్ బాదల్, ఎన్సీపీ-ఎస్పీ పార్టీ నాయకురాలు సుప్రియా సూలేలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ ప్యానెల్‌లో తాము చేరబోమని కాంగ్రెస్ పార్టీతో పాటు తృణముల్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బిజూ జనతాదళ్ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి.



# శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపొండి!

## వలస కార్మికులపై యుఎస్ ఆర్థిక సలహాదారు బెస్సెంట్ అక్కసు

**వాషింగ్టన్,నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్1బీ వీసాల విషయంలో యూటర్న్ తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన వలస కార్మికుల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. అమెరికా పారిశ్రామిక సెక్టార్‌తో పాటు రక్షణ రంగంలో పురోగతి సాధించాలంటే నైపుణ్యం ఉన్న కార్మికులను విదేశాల నుంచి అమెరికాకు రప్పించాలని అయితే, అది పరిమిత స్థాయిలో ఉండాలని అన్నారు. కానీ వీటిపై తాజాగా ట్రంప్ ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ నీళ్లు చల్లారు. ట్రంప్ తీసుకు రాబోతున్న కొత్త విధానం నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నమేనని అభివర్ణించారు. దశాబ్దాల ఔట్‌సోర్సింగ్ తర్వాత అమెరికన్ తయారీ రంగాన్ని తిరిగి నిర్మించడం ఈ విధానం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను మూడు, ఐదు లేదా ఏడు సంవత్సరాల పాటు అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి దేశంలోకి తీసుకురావాలని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్లిపోవచ్చు, అప్పుడు అమెరికన్ కార్మికులు ఆ స్థానాలను భర్తీ చేస్తారని బెస్సెంట్ పేర్కొన్నారు. విదేశీ కార్మికులు అమెరికన్ల ఉద్యోగాలను లాక్కుంటారనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు.

ఇకపై విదేశీ నిపుణులు వచ్చి అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోతారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగానే బెస్సెంట్ ట్రంప్ పరిపాలన ఆర్థిక ఎజెండాను కూడా ప్రస్తావించారు. సంవత్సరానికి 1,00,000 డాలర్ల కంటే తక్కువ సంపాదించే కుటుంబాలకు సుంకాల ద్వారా వచ్చే డబ్బుల్లోంచి 2,000 వేల డాలర్లు అందించబోతున్నట్లు వివరించారు. బలమైన వాణిజ్య విధానాల ప్రయోజనాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందేలా చూడటంలో ఇది భాగమని ఆయన స్పష్టం చేశారు.

# ఖైదీల రెమిషన్ విడుదలలో విఫలమైన రాష్ట్రాలు

## ఐదు రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఖైదీల ముందస్తు విడుదల (కమిషన్) విధానాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైన ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు చివరి అవకాశం ఇచ్చింది. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు రెండు నెలల్లోగా ఈ విధానాలను సంపూర్ణంగా అమలు చేయాలని గురువారం గడువు విధించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం.. బెయిల్, రెమిషన్ విధానాలకు సంబంధించిన సమస్యలపై సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం స్ట్రాటజీ ఫర్ గ్రాంట్ ఆఫ్ బెయిల్ కేసులో ఈ ఆదేశాలు జారీ చేసింది. లిజ్ మాథ్యూ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ ఐదు రాష్ట్రాలు తమ ముందస్తు విడుదల విధానాలను, నిబంధనలను ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాల తరఫున చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ, చివరి అవకాశంగా, ఈ ఐదు రాష్ట్రాలు పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించేందుకు ఈ ఉత్తర్వుల తేదీ నుంచి రెండు నెలల సమయం ఇస్తున్నామని ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేరళ పాక్షికంగానే నిబంధనలు అమలు చేసిందని పేర్కొన్న కోర్టు, ముందస్తు విడుదల అభ్యర్థనలను తిరస్కరించినప్పుడు కారణాలను తప్పనిసరిగా వెల్లడించేలా చట్టపరమైన సవరణ చేసేందుకు నాలుగు నెలల గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలకమైన సూచన చేసింది. ఒక ఖైదీ ముందస్తు విడుదలకు అర్హత సాధించడానికి కనీసం ఆరు నెలల ముందే అతని కేసును రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించాలని ఆదేశించింది. దీనివల్ల అర్హత పొందిన తర్వాత కూడా ఖైదీలు అనవసరంగా జైలులో గడపాల్సిన పరిస్థితిని నివారించవచ్చని అభిప్రాయపడింది. ఈ కేసులో మరో ముఖ్యమైన ఆదేశాన్ని సుప్రీంకోర్టు జారీ చేసింది. రెమిషన్ విధానాల అమలు పురోగతిని ఆయా రాష్ట్రాల హైకోర్టులు పర్యవేక్షించాలన్న లిజ్ మాథ్యూ సూచనను అంగీకరించింది. సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సుమోటోగా రిట్ పిటిషన్ నమోదు చేసి, ఆ తర్వాత ఒక డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేసి రెమిషన్, ముందస్తు విడుదల విధానాల అమలును పర్యవేక్షించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## నేటి ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం - విజయోత్సవ ర్యాలీలపై ఇసి నిషేధం - 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** బీహార్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 5గంటల కల్లా తుది ఫలితాలు వెలువడనున్నాయి. బీహార్‌లోని 243 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మైక్రో అబ్జర్వర్‌తో కూడిన 4,372 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు సిఇఓ వినోద్ సింగ్ గుంజియల్ తెలిపారు. కౌంటింగ్ కోసం దాదాపు 18వేల మందికి పైగా ఆయా అభ్యర్థులు తమ ఏజెంట్లును నియమించుకున్నారని వివరించారు. పోలీసులు, పారా మిలిటరీ బలగాలతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు డిజిపి వినయ్ కుమార్ తెలిపారు. చెనారి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిపై ఫిర్యాదులు రావడంతో అతడిని కౌంటింగ్ ప్రక్రియతో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల నుంచి తప్పించినట్లు సిఇఓ వినోద్ సింగ్ తెలిపారు. బీహార్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67.13శాతం ఓటింగ్ నమోదు కావడంతో చరిత్ర సృష్టించింది. భారత ఎన్నికల సంఘం ప్రకారం, 1951 తర్వాత బీహార్‌లో ఇదే అత్యధికం. 62.98శాతం మంది పురుషులు, 71.78శాతం మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకుని మరో రికార్డు సృష్టించారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఏ ఒక్క బూత్‌లోనూ రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చాలా ప్రశాంతంగా ఈసారి ఎన్నికల ప్రక్రియ ముగియడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ఫలితాలపై అధికార ఎన్‌డిఏ, విపక్ష మహాఘట్ బంధన్ గెలుపు ధీమాతో ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ మాత్రమే అధికార ఎన్‌డిఏ వైపు మొగ్గు చూపాయి. అత్యంత ప్రాముఖ్యమున్న తొమ్మిది సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం 243 సభ్యుల అసెంబ్లీలో ఎన్‌డిఏ సరాసరి 147 స్థానాలు విజయం సాధించనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నాయకులు తిరస్కరించారు. ఎగ్జిట్ పోల్స్‌ను నకిలీవిగా జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ అభివర్ణించారు. మరి బీహార్ ఓటరు తీర్పు ఎటు వైపు ఉంటుందో వేచిచూడాలి.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పాట్నాలో నవంబర్ 16 వరకు మోడల్ ప్రవర్తనా నియమావళి పొడిగించారు. విజయోత్సవ ర్యాలీల పై నిషేధం విధించారు. ఢిల్లీ పేలుడుతో అప్రమత్తమైన కేంద్ర ఎన్నికల సంఘం, బీహార్ అధికార యంత్రాంగం.. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**8 అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు కూడా:** ఆరు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈనెల 11న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గం.లకు ప్రారంభం కానుంది. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోటా, అంటా(రాజస్థాన్), నుపాద(ఒడిశా), జూబ్లీహిల్స్ (తెలంగాణ),

డంపా(మిజోరం) ఘట్‌శీల్ (జార్ఖండ్), టర్న్‌టరన్(పంజాబ్) నియోజక వర్గాల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు వెలువడనుంది.

అధికార పార్టీకి అనుకూలమా? ప్రతిపక్ష పార్టీకి అందలమా? అన్నది ఉదయం 10గంటలకల్లా తేలిపోనుంది.

# ఢిల్లీలో బస్సు పేలడంతో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఢిల్లీలోని రాడిసన్ హోటల్ వద్ద గురువారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో మరో పేలుడు జరిగిందని జనం వణికిపోయారు. ఓ మహిళ ఫోన్ చేయడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. వాహనాల రాకపోకలను దారిమళ్లించి ఘటనా స్థలంలో క్షుణ్ణంగా పరిశోధించగా బస్ టైర్ పేలడం వల్లే భారీ శబ్దం వచ్చిందని తేలింది. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మీడియాకు ఓ స్టేట్ మెంట్ విడుదల చేశారు. గురువారం ఉదయం ఓ మహిళ ఎమర్జెన్సీ నెంబర్ కు కాల్ చేసింది. తాను గురుగ్రామ్ వెళుతుండగా మహిపాల్ పూర్ ఏరియాలోని రాడిసన్ హోటల్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని తెలిపింది.

దీంతో తమ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, అక్కడ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినట్లు కనిపించలేదని చెప్పారు. స్థానికులను, వాహనదారులను ఆరా తీయగా ఓ గార్డు అసలు విషయం వెల్లడించాడని తెలిపారు.

# సంపన్నుల సరదా.. రూ. కోట్లు ఇచ్చి మనుషుల వేట!



**సరాయెవో, నవంబరు 13:** యుద్ధంతో అల్లాడుతోన్న ప్రజలపై కనికరం చూపాల్సింది పోయి.. కొందరు సంపన్నులు అరాచకానికి పాల్పడ్డారు. సరదా కోసం భారీగా సొమ్ములు వెచ్చించి మరీ అమాయక పౌరులను వేటాడి చంపారు. దాదాపు మూడు దశాబ్దాల కిందట బోస్నియాలో చోటుచేసుకున్న ఈ నరమేధం తాజాగా బయటపడింది. దీంతో ఆ సంపన్నులపై ఇటలీ దర్యాప్తు చేపట్టింది. 1992-95 మధ్య బోస్నియాలో జరిగిన యుద్ధం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా చరిత్రలోనే అత్యంత హింసాత్మక సాయుధ ఘర్షణగా నిలిచింది. 1992 ఆరంభంలో బోస్నియా-హెర్జెగోవినాను గణతంత్ర ప్రాంతంగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. దీన్ని వ్యతిరేకించిన 'బోస్నియా సెర్బ్స్' తన దళాలతో కలిసి బోస్నియా రాజధాని సరాయెవో నగరాన్ని ఆక్రమించి తమ నియంత్రణలోకి తీసుకున్నాయి. దాదాపు మూడేళ్లకు పైగా జరిగిన ఈ యుద్ధంలో 11 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ యుద్ధం సమయంలో కొందరు ఇటలీ దేశస్థులు అత్యంత దారుణాలకు పాల్పడ్డారని తాజాగా పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. వీరు డబ్బులిచ్చి సరాజెవో వీధుల్లో పౌరులను కాల్చి చంపినట్లు పేర్కొన్నాయి. 'స్నైపర్ టూరిజం' పేరుతో జరిగిన ఈ అరాచకాన్ని బోస్నియా సెర్బ్స్ దళాలు వెనకుండి నడిపించాయని తెలిపాయి. ఇటలీకి చెందిన సంపన్నులను సరాజెవో చుట్టూ ఉన్న కొండల ప్రాంతాలకు ఈ దళాలే తరలించాయట. అక్కడ వీరు స్నైపర్ తుపాకులతో అమాయకులను వేటాడి చంపినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆ సంపన్నులు లక్ష యూరోల వరకు (దాదాపు రూ. కోటి) వరకు చెల్లించారట. మనిషి బట్టి ఈ వేటకు నిర్ణయించారని, చిన్నారులైతే ఎక్కువ మొత్తం ఇచ్చే వారిని ఆ కథనాలు వెల్లడించాయి. వృద్ధులను ఉచితంగా వేటాడేందుకు దళాలు అనుమతించాయని తెలిపాయి. బోస్నియా యుద్ధం సమయంలో విదేశీయులు స్నైపర్ టూరిజానికి పాల్పడినట్లు గతంలోనే అనేకసార్లు కథనాలు వచ్చాయి. దీంతో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఎజియో గవాజెనీ కొన్నేళ్ల కిందట నివేదిక తయారుచేశారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేకపోవడంతో దాన్ని పక్కనబెట్టారు. ఈ క్రమంలోనే 2022లో స్లోవేనియా దర్శకుడు ఒకరు 'సరాయెవో సఫారీ' పేరుతో డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేశారు. దీన్ని చూసిన తర్వాత ఎజియో గవాజెనీ మళ్లీ తన పరిశోధనలు ప్రారంభించారు. బోస్నియా సెర్బ్ మిలిటరీ అధికారి సహా పలువురి నుంచి వాంగ్మూలాలను సేకరించి వాటి ఆధారాలతో నివేదిక రూపొందించారు. దాన్ని ఇటలీ దర్యాప్తు అధికారులకు సమర్పించారు. ఆయన పెట్టిన కేసు ఆధారంగా తాజాగా దీనిపై మిలాన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ కథనాలు ఇటలీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# సైన్యాధ్యక్షుడికే సర్వాధికారాలు పాక్‌లో సైనిక పెత్తనానికి చట్టబద్ధత

**ఇస్లామాబాద్, నవంబరు 13:** పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడికి అపరిమిత అధికారాలు కట్టబెడుతూ, అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అధికారాలను పరిమితం చేస్తూ రూపొందించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు పాక్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం దేశంలో ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను "చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్" అనే నూతన పదవిలో నియమించనున్నారు. ఈ హోదాతో ఆయనకు ఆర్మీతో పాటు నౌకాదళం, వాయుసేనపై కూడా పూర్తిస్థాయి అధికారాలు లభిస్తాయి. త్రివిధ దళాలపై సైన్యాధిపతికి అధికారికంగా కమాండ్ ఇవ్వడం ఇదే తొలిసారి. అలాగే ఈ చట్టంలోని నిబంధనలు మరింత వివాదాస్పదంగా మారాయి. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా అసిమ్ మునీర్ తన ర్యాంకును కొనసాగిస్తారు. ఆయనకు జీవితకాలం పాటు చట్టపరమైన విచారణల నుంచి పూర్తిస్థాయి రక్షణ కల్పించనున్నారు.



# ప్రతి కాశ్మీరీ ఉగ్రవాదికాదు

**అందరినీ ఒకే కోణంలో చూడవద్దు**

**జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**

**శ్రీనగర్, నవంబరు 13:** ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్ము కాశ్మీరలోని కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుందని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారని అన్నారు.

## సంక్షిప్తంగా..

### మాదక ద్రవ్యాల నుంచి కాశ్మీర్‌కు విముక్తి కలగాలి: శ్రీశ్రీరవిశంకర్




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** మాదక ద్రవ్యాల నుంచి కశ్మీర్ విముక్తి పొందేలా అందరూ కృషి చేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హింస లేని సమాజం, వ్యాధి లేని శరీరం, గందరగోళం లేని మనస్సు, దుఃఖం లేని ఆత్మ తన కల అని చెప్పారు. ఇవి ప్రతి ఒక్కరి జన్మహక్కు అన్నారు. ఈ నెల 11న జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ బక్షి స్టేడియంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ఎడ్యూ యూత్ డ్రగ్ ఫ్రీ కశ్మీర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 కళాశాలలు, 4 విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 20వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారందరితో రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు.

### బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస



**ఢాకా, నవంబరు 13:** బంగ్లాదేశ్‌లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో ఈ నెల 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. దాంతో గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

### ఢిల్లీ పేలుళ్లకు మద్దతిస్తూ పోస్టులు! అసోంలో 15 మంది అరెస్టు



**గువాహతి, నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుళ్ల ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింపగా, కొందరు మాత్రం దీనిపై పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పేలుళ్లకు సంబంధించి సోషల్ మీడియాలో అనుచిత, అవమానకరమైన పోస్టులు పెట్టిన వారిపై అసోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా 15 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్వయంగా వెల్లడించారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

ఈ విషాద ఘటనను కీర్తిస్తూ పోస్టులు పెట్టిన వారిపై అసోం పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పేలుళ్లపై అవమానకరమైన పోస్టులు పెట్టినందుకు అసోంలో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశాం. నిన్న రాత్రి ఆరుగురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 15కి చేరిందని ఆయన తెలిపారు.

### మాస్కులు కూడా సరిపోని తీవ్రస్థాయిలో ఢిల్లీ కాలుష్యం

**న్యూఢిల్లీ,నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉంది. ఇప్పటికే గ్రాప్ 3 స్థాయిని దాటిపోవడంతో పగటిపూట 11 గంటలు దాటుతున్నా మంచుతో రోడ్లన్నీ తడిసిపోతున్నాయి. వాహనాల రాకపోకలు కూడా కనిపించనిస్థాయిలో ఓపక్క మంచుకురుస్తుంటే వాహన కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ఈ నెల మొదటి వారంనుంచి కూడా రాజధాని నగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో పెరిగింది. పొరుగుననే ఉన్న హర్యానా, పంజాబ్‌సరిహద్దుల్లో రైతులు వరిదుబ్బులు కాల్చడంవల్లనే కాలుష్యం పెరుగుతోందని చెప్పినప్పటికీ వాహన కాలుష్యమే అధికంగా ఉందని తెలుస్తోంది. రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. కొన్ని రోజులుగా గాలి నాణ్యత సూచిక 400కిపైనే నమోదవుతోంది. దీంతో రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య పరిస్థితిని చాలా తీవ్రమైనదిగా అభివర్ణించింది. వాయు కాలుష్య తీవ్రతకు మాస్కులు కూడా సరిపోవని వ్యాఖ్యానించింది.

# 43రోజుల షట్‌డౌన్ ముగింపు!

## ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం

**వాషింగ్టన్, నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ముగిసింది. అమెరికా చరిత్రలోనే అత్యధికంగా 43 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్‌కు ముగింపు పలుకుతూ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి కీలకమైన ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేశారు. రిపబ్లికన్ల ఆధ్వర్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు 222, 209 ఓట్ల తేడాతో ఆమోదం లభించిన కొద్ది గంటల్లోనే అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీనికి మూడు రోజుల ముందే సెనేట్ కూడా ఆమోదముద్ర వేసింది. సుదీర్ఘ ప్రభుత్వ ప్రతిష్టంభన ముగియడంతో ట్రంప్ వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రిపబ్లికన్ల సమక్షంలో మాట్లాడుతూ మేము ఎన్నటికీ బలవంతపు వసూళ్లకు లొంగిపోమనే స్పష్టమైన సందేశాన్ని పంపిస్తున్నామని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనతో అక్కడి రిపబ్లికన్ చట్టసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఫెడరల్ నిధులకు సంబంధించిన బిల్లుకు సెనేట్‌లో ఆమోదం దక్కకపోవడంతో సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ మొదలైంది. డెమొక్రాట్లు తమ వైఖరిని మార్చుకోకపోవడంతో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా సెనేట్‌లో బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. దీంతో నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌస్ తెలియజేసింది. ఈ రికార్డుస్థాయి షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. షట్‌డౌన్ సమయంలో జీతం లేకుండా పని చేసిన ఫెడరల్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. విమానయాన రంగంపై ప్రభావం తీవ్రంగా పడింది.



14-11Pg6exHMNWJQE 10_14-11Pg6exHMNWJQE.qxd 14/Nov/25 12:05 AM Page 1



# పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ సుముఖం

## సిఎం చంద్రబాబుతో తైవాన్ ప్రతినిధి బృందం భేటీ



**విశాఖ, నవంబరు 13:** తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సీఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్ లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్ కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇజౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

# 4 గిగావాట్ల విద్యుదుత్పత్తికి హీరో గ్రూప్ ఎంఓయు

## ఎపిలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు - అనకాపల్లి జిల్లాలో టాయ్‌పార్క్

## - రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీ!



**విశాఖపట్నం, నవంబరు 13:** 4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నామని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫ్యాబ్రికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.

# క్రెడిట్ చోరీ స్కీం చాలా బాగుంది

## మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ "ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హాయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.

# పరకామణి విచారణలో అనూహ్య ట్విస్ట్ !

## విచారణపేరుతో వేధించకుండా ఆదేశాలివ్వాలని రవికుమార్ హైకోర్టులోపిటిషన్

## - 'పెద్ద'ల పాత్రపై తేల్చేందుకు సిఐడి రంగం సిద్ధం

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసు వ్యవహారంలో లోతైన దర్యాప్తు చేపట్టిన సిఐడి బృందం విచారణ వేగవంతం చేస్తోంది. ఇప్పటికే దర్యాప్తులో దిగిన సిఐడి అధికారులు ఎనిమిదిరోజుల్లో సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీలు, డిఎస్పీలు బృందం అన్ని కోణాల్లో నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను, గత పోలీస్ అధికారులు ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐని, విజిలెన్స్ గత విజిఒను ,పరకామణి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, కొందరు ఉద్యోగులను విచారణ చేసింది. విచారణలో పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేయడం, తదుపరి పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే నిందిడుతు రవికుమార్‌ను అరెస్ట్ చేయకుండా అప్పట్లో టిటిడి బోర్డు పెద్దలు, టిటిడిలో ఓ కీలక అధికారి, సివిఎస్ఒ, ఓ పోలీస్ అధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి 41ఎ నోటీసులు ఇప్పించడం,చివరకు కేసులో లోక్‌అదాలత్‌తో రాజీచేయించడం. పర్యవసానంగా శ్రీవారి కానుకగా 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను రవికుమార్‌నుండి టిటిడికి ఇప్పించడం జరిగిపోయింది. సిఐడి లోతైన దర్యాప్తులో భాగంగా రవికుమార్‌ఆస్తులు పై నిఘా ఉంచి వాటికి సంబంధించిన దస్తావేజులు,ఆస్తుల రికార్డులను రాబట్టే ప్రయత్నంలో ముందుకు కదులుతున్నారు. ఇదే సమయంలో టిటిడి పరకామణి చోరీ కేసులో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో రవికుమార్ గురువారం సవాల్‌చేశాడు. ఆయన తరపున న్యాయవాది దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ప్రధనా న్యాయమూర్తి బెంచ్ విచారణ జరిపింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌ను పిల్‌తో కలసి విచారణ చేస్తామని ధర్మాసనం తెలిపింది. అయితే లోక్‌అదాలత్‌తో రాజీఅయిన కేసులో మళ్లీ విచారణ పేరుతో పిటిషనర్‌ను ఇబ్బందిపెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. విచారణ పేరుతో సిఐడి అధికారులు వేధించకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోరారు.

## నకిలీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలన్న వ్యాజ్యంపై హైకోర్టు విచారణ

## - కౌంటర్ దాఖలు చేయమని ప్రభుత్వానికి ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసును సిబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ మాజీ మంత్రి జోగి రమేష్ ఏపీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు ఈ నెల 26 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వం,హోం శాఖ,డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా జోగి రమేష్ తరపున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. నకిలీ మద్యం కేసులో సిట్ విచారణ రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో దారి తప్పుతోందని ఆరోపించారు. సిబిఐ విచారణ కోరుతూ పిటీషన్ వేసిన వ్యక్తినే నిందితునిగా అక్రమంగా అరెస్ట్ చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు...సిట్ విచారణ ఎలా జరుగుతోంది? సీబీఐకి కేసు అప్పగించాలా?అనే అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

**విజయవాడ నవంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు విడుదలపై ఆర్టీసి ఉద్యోగ సంఘాలు,కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.



## వేడుకగా అంతర్జాతీయ

# సాంస్కృతిక నృత్యవాహిని

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** మూడురోజులుపాటు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్జాతీయ నృత్యవాహిని గురువారం ఉదయం వేడుకగా ఆరంభమైంది. ప్రపంచ నృత్య సంప్రదాయాల సమ్మేళనం, కళద్వారా ఐక్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలు ఉంటాయి. తిరుపతిలో నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మొదలైంది. ముఖ్యఅతిధిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, మైసూరు విశ్వవిద్యాలయం ఆచార్య కె.శీల శ్రీధర్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని, కన్వీనర్ ఆచార్య పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ హిమబిందు హాజరయాయ్యరు. నృత్యం యొక్క ప్రాముఖ్యతను,వివిధ డాన్స్ ఫార్మ్స్,అందరి జీవితాల్లో ఒక భాగంగా మారిందన్నారు. నృత్య వారసత్వాన్ని సంరక్షించడ, పునరుద్ధరించడం, కొత్త నృత్యరూపాయాలను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# తిరుమల సమాచారం

## మరింత నాణ్యతతో బియ్యం సరఫరా చేయాలి

### - 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లోని రైస్‌మిల్లర్లు 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. రైస్‌మిల్లర్లు సరపరా చేసిన బియ్యం శాంపిల్స్ తీసుకుని ఉడికించిన తరువాత క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే అన్నప్రసాద వినియోగానికి అనుమతించాలని అన్నప్రసాదం విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మిల్లర్లు కూడా బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టిటిడి అధికారులకు అందజేయాలని, తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రైస్‌మిల్లర్లతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశమయ్యారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ఏపి,తెలంగాణ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్ధేశిత ప్రమాణాలకు అనుగుణంగా టిటిడికి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. టిటిడిలో ప్రతిరోజూ తిరుమల, తిరుచానూరులో పాటు ఇతరస్థానిక ఆలయాల్లో ప్రసాదాల తయారీకి 20వేల కిలోల బియ్యం వినియోగమవుతుందన్నారు. ప్రతినెలా రైస్‌మిల్లర్లతో వర్చువల్ సమావేశం, మూడునెలలకోసారి నేరుగా సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి సేవకుల ద్వారా ప్రతినెలా అన్నప్రసాదం నాణ్యతపై సర్వేచేసి, భక్తుల అభిప్రాయాలను అనుసరించి బియ్యం నాణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, వేర్‌హౌజ్ డిప్యూటీ ఇఒ పద్మావతి, ప్రొక్యూర్‌మెంట్ విభాగాధిపతి ఉమాశంకర్, శ్రీవారి ఆలయ పోటు ఎఇఒమునిరత్నం, క్యాటరింగ్ ప్రత్యేక అదికారి శాస్త్రి పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి :బిజెపి చీఫ్ మాధవ్



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నేత్రదర్శనం అద్భుతంగా జరిగిందని రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజల కోసం అన్ని రాజకీయపార్టీలు కూడా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు. గురువారం ఉదయం బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేతలు భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్,రమేశ్‌నాయుడుతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలపై తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎంఎల్‌ఎ విష్ణువర్ధన్‌రాజు,తెలంగాణ ఎంఎల్‌ఎ సునీతాలక్ష్మారెడ్డిలు తెలిపారు. గురువారం ఉదయం వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధిచెందాలి : మంత్రి పార్ధసారధి



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం భగవంతుడు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని విధాలా మరింతగా అభివద్ధి చెందాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచారశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడులక్షల గృహాలకు గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. ఈ గృహవాసుందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చుడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రతి ఇంటినుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఐటి ,విద్యశాఖమంత్రి నారాలోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నారని మంత్రి పార్ధసారధి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో మంత్రి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాలనుండి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబర్ 13, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకు వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07113 రైలు ఈనెల 18 నుంచి జనవరి 13 వరకు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07114 రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్,బేగంపేట్,లింగంపల్లి, శంకరపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, మల్ ఖైడ్ రోడ్, యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల,కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు లతోపాటు, తమిళనాడు,కేరళ రాష్ట్రంలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

నాందేడ్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07111రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం నాందేడ్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నాందేడ్ వెళ్ళే నంబర్ 07112 రైలు ఈనెల 22 నుంచి జనవరి 17 వరకు ప్రతి శనివారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో

ఈ రైళ్లు దక్షి ణ మధ్య రైల్వేలోని ముద్ ఖేడ్, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మెడ్చల్,బోలారం, కాచిగూడ,షాద్ నగర్,జడ్చర్ల, మహబూబ్ నగర్,వనపర్తి రోడ్, గద్వాల,కర్నూలు,డోన్, గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడవ,రాజంపేట, రేణిగుంట,తిరుపతి,చిత్తూరు లతోపాటు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని అన్ని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ,నవంబరు 13,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాధాన్యతరంగాలకు అవసరమైన అన్ని నిధులను ప్రణాళికాయుతంగా ఏర్పాటు చేసుకోవాలని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.ఆయా రంగానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామన్నారు.రాయలసీమ హార్డికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం.ఇందుకు ఎంత నిధులు అవసరమవుతాయి? కేంద్ర పథకాలు వేటి నుంచి నిధులు సమీకరించే ఆస్కారం ఉందో పక్కా ప్రణాళిక రూపొందించాలని ఉద్యానశాఖ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాధాన్య ప్రాజెక్టులు,పనులకు ఇంకా ఎన్ని నిధులు కావాలి? ఎలా సమీకరించాలి....అనే అంశాలపై రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టి సారించింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం జలవనరుల శాఖ,పంచాయితీ రాజ్,రాయలసీమ హార్టికల్చర్,రహదారులు భవనాల శాఠఖ ముఖ్య కార్యదర్శులు,ప్రత్యేక ప్రధాన కార్యాదర్శులతో వరుస సమీక్షలు నిర్వహించారు. ప్రాధాన్య అంశాలపై ఖర్చులు, చెల్లింపులు, బకాయిలు, నవంబరుతో సహా రాబోయే 5 నెలల్లో ఆయా శాఖలకు ఇంకా ఎన్ని నిధులు అవసరం, ఎలా సమకూర్చుకోవాలి...అనే అంశాలపై ఆర్థిక శాఖ ప్రణాళికకు అనుగుణంగా సమావేశంపై దృష్టిసారించింది. జలవనరుల శాఖలో పోలవరం ప్రాజెక్టుకు తాజాగా ఇచ్చిన రూ.1000 కోట్ల ఖర్చుతో పాటు వెలిగొండ,హంద్రీనీవా,గాలేరు నగరి,పోలవరం ఎడమ కాలువ వంటి వాటికి నిధులు అవసరమవుతాయో ఆర్థిక శాఖ అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు అడ్డాన్సుగా నిధులు ఇస్తోంది. వాటిలో 75% ఖర్చు చేస్తే మళ్ళీ ఇచ్చేందుకు వీలుగా కేంద్ర ఆదేశాఆదేశాలున్నాయి. కిందటి ఆర్థిక సంవత్సరం ఇచ్చిన నిధుల్లో ఇంకా రూ.2,177.47 కోట్లు ఖర్చు చేయాలి. వాటిలోని రూ.100 కోట్లకే పోలవరం సింగిల్ నోడల్ ఖాతాకు ఆర్థిక శాఖ బదిలీ చేసింది. ఇందుకు జలవనరుల శాఖ ప్రస్తుతం రూ.1300 కోట్లకు బిల్లులు స్దిదం చేసింది. ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తయితే మరో విడత నిధులకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపేందుకు వీలుంటుంది. జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని పొడిగించేందుకు కేంద్రం అంగీకరించినా లిఖితపూర్వక ఆదేశాలు రాలేదు. వైకాపా హయాంలో రూ.4000 కోట్లే ఖర్చు పెట్టారు. ఈ పథకం కింద మరో రూ.23000 కోట్లు అవసరం...నిధుల సమీకరణకు రూ.10 వేల కోట్ల జాతీయ,మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.10 వేల కోట్లు రుణం తీసుకొచ్చే ప్రతిపాదన కొలిక్కి వస్తోందని పంచాయితీరాజ్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ఆర్థికశాఖ,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు అవసరమని చెప్పారు.గ్రామీణ రహదారులకు రూ.2వేల కోట్లు అవరసరం. ఈ నిధులు ఎలా సమీకరించాలనే చర్చ జరిగింది.



ప్లాంటును వ్యతిరేకించాలని సమావేశమైన గ్రామస్తులు

## నగరపాలెంలో బ్రూవరీస్ ప్లాంట్ వద్దు

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని రణస్థలం పంచాయతీ పరిధిలో నగరపాలేం సమీపంలో బ్రేవరీస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో గురువారం గ్రామస్తులంతా సమావేశమయ్యారు. బ్రేవరీస్ ప్లాంట్ ఏర్పాటును గ్రామస్తులంతా ఏకమై అడ్డుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు. వ్యవసాయ భూముల్లో ప్లాంటును ఏర్పాటు చేస్తే రైతులంతా తీవ్రంగా నష్టపోతారని, అలాగే ప్లాంటుకు అవసరమైన జలాల సేకరణకై నిర్వాహకులు 250 నుంచి 300అడుగుల లోతు వరకు బోర్లు వేశారని, దీంతో భూగర్భ జలాలు ఇంకి వ్యవసాయానికి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాంటు ఏర్పాటుతో ఈ ప్రాంతంలో భూములన్నీ కలుషితమై వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఎట్టి పరిస్థితిలోనూ ప్లాంటు ఏర్పాటుకు ఒప్పుకోవద్దని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో కరిమజ్జి మల్లేశ్వరరావు, చందక రమణ, మజ్జి రమేష్, కరిమజ్జి భాస్కరరావులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. బ్రేవరీస్ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తూ నగరప్పాలేం గ్రామస్తులు ఈ ప్లాంటును వారి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## ఆరోపణలు రుజువు చేయండి



విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూఆక్రమణకు పాల్పడ్డారన్న అభియోగాలను నిరూపించాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేసారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములు ఆక్రమించారంటూ పవన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు. పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్‌లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలొద్దు

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. ఇది పీపీపీ కాదని, పీపీబీ (బిలియనీర్ల ప్రోగ్రామ్) అని ఆయన ఆరోపించారు. మెడికల్ కాలేజీలను నారాయణ కొన్నా, మరెవరు కొనుగోలు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై తాను హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశానని తెలిపారు. తన పిల్ హైకోర్టులో కొట్టివేతకు గురికాలేదని, ఒకవేళ అలా జరిగినా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. "జగన్ నన్ను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు, చంద్రబాబు ఇంకా నా ఆశీస్సులు తీసుకోవడం లేదు" అని పాల్ వ్యాఖ్యానించారు.

## బౌండరీలతో బాలక్రిష్ణ విజృంభణ



గుంతకల్లు రైల్వే, నవంబరు 13 ప్రభాత వార్త: అద్భుతమైన తన మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లు విసిరిన బంతులను ఫోర్లు, సిక్స్‌లు బాది స్టేడియం బయటకు పరిగెత్తించాడు బాలక్రిష్ణ. స్థానిక రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో జరుగుతున్న వార్షిక ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో టిఆర్‌ఎస్ఓ/ రన్నింగ్ జట్టు 97 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టిఆర్‌ఎస్ఓ/ రన్నింగ్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరు గుల లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టుపై ఉంచింది. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అకౌంట్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో రెండు మ్యాచ్‌లలో గెలుపొంది టిఆర్‌ఎస్ఓ/ రన్నింగ్ జట్టు ప్రథమ స్థానంలో ఉంది. టిఆర్‌ఎస్ఓ/ రన్నింగ్ జట్టులో వికెట్ కీపర్ బాలక్రిష్ణ 59 బంతుల్లో 8 సిక్సర్లు, 12 ఫోర్లతో 118 పరుగులు చేసి ఇన్నింగ్స్‌లో రికార్డుగా నిలిచాడు.

## ఐసర్‌లో సైన్స్ అకాడమి సమావేశాలు




శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ రిసెర్చ్ విద్యాసంస్థల సారధ్యంలో పాతికేళ్ళ తరువాత విభజన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా మొదటి సారి నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ అమిత్‌కుమార్ తెలిపారు. 25 సంవత్సరాల సుధీర్ఘ విరామం తరువాత ఏపిలో ప్రతిష్టాత్మక సైన్స్ అకాడమి సమావేశాలు ఆంధ్ర రాష్ట్రంలో నిర్వహించటం గర్వంగా ఉందన్నారు. ఐసర్ విద్యాసంస్థలో ఈ నెల 14 నుంచి 16 వరకు ఇండియన్ ఆకాడమీ ఆఫ్ సైన్స్ ఆఫ్ సైన్సెస్ 91వ వార్షికోత్సవం నిర్వహించుటకు అవకాశం లభించిందన్నారు. ఈ సమావేశాల ద్వారా సైన్స్ టెక్నాలజీ ఫలాలను సమాజానికి అందించే విధంగా కృషి జరుగుతుందని అమిత్ కుమార్ పత్రా వివరించారు. దేశ విదేశాల నుంచి 150 మంది శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు వస్తున్నారని వివరించారు. దేశ వ్యాప్తంగా సుమారు 1050 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో సైన్స్ టెక్నాలజీ, ఎనర్జీ టెక్నాలజీ, మ్యానుప్యాక్చరింగ్ అంశాలకు సంబంధించి విస్తృత స్థాయి చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ విస్తృమైన చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ పరిశోధనలకు ఈ సమావేశాలు దోహదపడతాయని వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఐసర్ రిజిస్ట్రార్ ఇందిర్‌ప్రీతిసింగ్ కోహ్లి, ప్రొఫెసర్లు ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ అమిత్ కుమార్, ఎస్వి యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ నరసింగారావు, తిరుపతి ఐఐటి ప్రొఫేసర్ అరుణ్, ఇతర ప్రొఫేసర్లు రాఘవన్, గోపాల్ రఘునందన్, హేమలత, బలరాం, ఇందిరా ప్రీతి, సిద్ధి దత్త పాల్గొన్నారు.

# సదస్సుకు ముందే భారీగా ఎంఓయులు

## ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు

- రూ. 3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన శాఖలోనే రూ. 2.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన సంస్థలు
- ఎపిని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం
- పారిశ్రామిక రంగానికి ఎపి ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు
- ప్రభుత్వం చేపట్టే అన్నక్యాంటీన్లకు విరాళాలు
- వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి: ముఖ్యమంత్రి
- రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు



విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త: పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సుకు ముందు రోజు గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సుమారు 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన వారితో వరుస భేటీలు నిర్వహించారు. అలాగే తైవాన్, ఇటలీ వంటి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏయే ప్రాంతంలో ఏయే రంగానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించడంతోపాటు... ఆయా ప్రాంతాల్లో ఉన్న పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏ విధంగా ఉంది... అక్కడ కనెక్టివిటీ ఏ విధంగా అభివృద్ధి చేశాం అనే విషయాలను వివిధ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తైవాన్, ఇటలీ దేశాలకు చెందిన పరిశ్రమలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చూడాలని ఆ దేశాల రాయబారులను ముఖ్యమంత్రి కోరారు. ఇక వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావడంతో పాటు... ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తంగా 35 ఎంఓయూలను ఒక్క రోజులోనే ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూలు ద్వారా భారీ పెట్టుబడులు రానున్నాయి.

భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు రోజే ఏకంగా రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఇలా పెట్టుబడులు




పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీల్లో రెన్యూ పవర్ వంటి ప్రముఖ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అప్పటి విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి ఏపీకి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో సుమారుగా రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. అయితే ఆ సదస్సు కంటే ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం చెక్కును బాలాజీ యాక్షన్ బిల్డ్ వేర్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది.

### వనరులున్నాయి... కనెక్టివిటీ ఉంది...

భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహించారు. అలాగే ఎంఓయూలు కుదుర్చుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీలో పరిశ్రమలు స్థాపించడానికి వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది ప్రభుత్వ ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. అందుకే ఇంధన రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### పెట్టుబడుల వెల్లువ... ఉద్యోగాల కల్పన...

పెట్టుబడుల సదస్సు ప్రారంభం కంటే ముందు రోజే వివిధ పరిశ్రమలు భారీ ఎత్తున పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. రూ.3.65 లక్షల కోట్ల మేర పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. మొత్తంగా 5 రంగాల్లో పెట్టుబడులు రాగా ఒక్క ఇంధన రంగం నుంచే రూ.2,64,787 లక్షల కోట్ల పెట్టుబుడులు వచ్చాయి. ఇంధన శాఖ 7 ఎంఓయూలు కుదుర్చుకుని ఈ పెట్టుబడులను రాబట్టింది. ఇంధన రంగంలో వచ్చిన పెట్టుబడుల ద్వారా 49,400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక మిగిలిన నాలుగు రంగాల్లో పెట్టుబడులు వచ్చిన విధానం పరిశీలిస్తే... 8 ఒప్పందాల ద్వారా ఏపీ సీఆర్డీఏకు రూ.32,300 కోట్లు, 7800మందికి ఉద్యోగాలు రానున్నాయి. 4ఎంఓయూల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రూ.2319 కోట్ల పెట్టుబడి, 8166 మందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. 3ఒప్పందాల కుదుర్చుకుని ఐ అండ్ ఐ రంగంలో రూ.12,255 కోట్ల పెట్టుబడులు, 1300మందికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. మరో 3 ఎంఓయూల ద్వారా 52,143 కోట్ల పెట్టుబడుల ద్వారా 32,105 మందికి ఉద్యోగాలు వచ్చేలా పరిశ్రమలు వాణిజ్యం రంగం ఆయా సంస్థల నుంచి హామీ పొందింది.

### కంపెనీల వివరాలివి...

రాష్ట్ర ప్రభుత్వంతో ఏయే కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.. ఎంత మేర పెట్టుబడులు పెట్టనున్నాయి... ఏ మేరకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**ఇంధన రంగం:**
ఎబిసి క్లీన్‌టెక్ ఆక్సిస్ఎనర్జీ వెంచర్స్ రూ.1,10,250 కోట్లు, 13500 మందికి ఉద్యోగాలు
రీన్యూ పవర్ రూ.25000 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
రీన్యూ ఇఫ్యూయల్స్ రూ. 17000 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు.
రీన్యూ ప్రైవేట్ లిమిటెడ్ రూ.12500 కోట్లు, 3250 మందికి ఉద్యోగాలు
నవయుగ ఇంజనీరింగ్ రూ.23427 కోట్లు, 6300 మందికి ఉద్యోగాలు
చింతా గ్రీన్ ఎనర్జీ రూ.27955 కోట్లు, 6600 మందికి ఉద్యోగాలు
ఫోర్ స్క్వేర్ గ్రీన్ ఎనర్జీ రూ.10205 కోట్లు, 1750 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.23450 కోట్లు, 6900 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.15000 కోట్లు, 15400 మందికి ఉద్యోగాలు

**పరిశ్రమలు- వాణిజ్య రంగం...**
రెన్యూ ఫొటో వాల్ టైక్స్ రూ.5451 కోట్లు, 3600 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.2200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.5000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
వైజాగ్ ప్రొఫైల్స్ లాజిస్టిక్స్ రూ.6000 కోట్లు, 5250 మందికి ఉద్యోగాలు
స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా రూ.4650 కోట్లు, 5400 మందికి ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్ రూ.1189 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు
అనంత్ టెక్నాలజీస్ రూ.1000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
ఏటీఆర్ వేర్ హౌసింగ్ రూ.1100 కోట్లు, 6200 మందికి ఉద్యోగాలు
లారస్ ల్యాబ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ రూ.1000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మల్లాది ఫార్మా రూ.353 కోట్లు, 355 మందికి ఉద్యోగాలు
ఈజౌల్ రూ.19000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
కోరమండల్ రూ.2000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్స్ రూ.1200 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
జూల్ రూ.1500 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు

**ఏపీ సీఆర్డీఏ:** మణిపాల్ గ్రూప్ రూ.15000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
బెర్జాయ గ్రూప్ రూ.8300 కోట్లు
అమరావతి లైఫ్ సైన్సెస్ రూ.2000 కోట్లు
మైసిటీ రూ.2000 కోట్లు
వివెన్స్ గ్రూప్ రూ.2000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
ఫ్యాషన్ ఎంటర్ ప్రెన్యూయర్ ఫండ్ రూ.1200 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు
ఏస్ అర్బన్ డెవలర్స్ రూ.1800 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు
ఐ అండ్ ఐ: క్రౌన్ ఎల్ఎస్జీ రూ. 10640 కోట్లు
ఆర్సీ ఆర్టీ రూ.1615 కోట్లు, 1300 మందికి ఉద్యోగాలు

**ఫుడ్ ప్రాసెసింగ్...**
ఉమెన్ ఓవా అగ్రో ఫుడ్ పార్క్ రూ.1440 కోట్లు, 7000 మందికి ఉద్యోగాలు
ఐటీసీ ఫుడ్స్ రూ.400 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
గాడ్రేజ్ అగ్రో వెట్ రూ.279 కోట్లు, 66 మందికి ఉద్యోగాలు
బిస్లరీ రూ.200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు

## భార్యను హతమార్చిన భర్త

బెలుగుప్ప, నవంబరు 13 ప్రభాతవార్త: నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం సాయంకాలం 4 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన శాంతితో గుంతకల్లుకు చెందిన వ్యక్తి అంజినేయులు వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన అప్పటి నుండి భార్య గ్రామమైన బెలుగుప్పలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ఆంజినేయులు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. భార్య శాంతి అదే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో అప్పుడే డ్రైవింగ్ నుంచి వచ్చిన భర్త ఆంజినేయులు ఆవేశానికి లోనై గురువారం భార్య శాంతిని కొడవలితో దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో భర్త ఆంజినేయులు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఉరవకొండ సిఐ మహానంది, బెలుగుప్ప ఎస్ఐ జి.శివ, ట్రైనింగ్ ఎస్ఐ జి.మహేష్, పోలీసు సిబ్బంది పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

## కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించాలి

### రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ ఆదేశం




ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా. పి.వి. చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంలో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో చలపతిరావు సమీక్షించారు. ఈ సందర్భంగా చలపతి రావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాలతో పాటు, ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీంకోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంపై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికలను వెంటనే సమర్పించాలని డా.చలపతి రావు అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం వివరణాత్మక కాంటూర్ మ్యాప్‌లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్‌ను డా.చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికరణంగా కొల్లేరుప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు అభిషేక్ గౌడ, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి. విజయ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శివయ్య సేవలో సినీనటి స్నేహ

శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం సినీనటి స్నేహ కుటుంబ సభ్యులతో ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలను జరిపించుకున్నారు. స్నేహకు ప్రోటోకాల్ఏ పిఆర్ఓ రవి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటుచేసారు. వారికి వేదపండితులు రాహు కేతుదోష నివారణ పూజలు జరిపి స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనాలు ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

## బెజవాడలో మహిళ దారుణ హత్య



విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13 ప్రభాతవార్త: బెజవాడలో భార్యాభర్తల మధ్య వివాదం భార్య హత్యకు దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యారావుపేట, విజయా టాకీస్ వద్ద ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న సరస్వతిని ఆమె భర్తే కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్యాభర్తల మధ్య కొంత కాలం నుండి వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పగ పెంచుకున్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భర్త విజయపాల్ విజయ్, భార్యాభర్తల మధ్య వివాదాల నేపథ్యంలో తన భార్య సరస్వతిని కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. కోర్టులో తన భర్త అయిన విజయ్‌పై అతని భార్య సరస్వతి వివాదాల నేపథ్యంలో పలు కేసులు దాఖలు చేసినట్లు తెలియవచ్చింది. దానిని దృష్టిలో ఉంచుకున్న విజయ్ కసితో ఆమెను తుదముట్టించాలని ఆలోచనకు వచ్చి పథకం ప్రకారం ఆమెను కత్తితో పొడిచి హత్య చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యారావుపేట సిఐ తెలిపారు.

## ఎసిబి పేరుతో సైబర్ నేరగాళ్ల ఫోన్

### రూ.3 లక్షలు పోగొట్టుకున్న సబ్ రిజిస్ట్రార్



మొగల్తూరు, నవంబరు 13 ప్రభాతవార్త: మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న సబ్బితీ శ్రీనివాసు ఢిల్లీ ఎసిబి అధికారులు ముసుగులో మోస పోయారు. రాష్ట్రంలో ఇటీవల ఎసిబి ఏకకాలంలో 12 కార్యాలయాలలో ఇటీవల సోదాలు జరిపి కేసులు నమోదు చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎసిబి అధికారులమని మీ ఆఫీసు నందు మెరుపు దాడి చేయకుండా ఉండాలంటే, రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆందోళన చెందిన సబ్ రిజిస్టర్ శ్రీనివాస్, ఎసిబి అధికారులు అంటూ చెప్పిన సైబర్ నేరగాళ్ల ఫోన్ నెంబర్‌కు, ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు పంపారు. అంతటితో ఆగని సైబర్ నెరగాళ్లు మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఎసిబి అధికారులను సంప్రదించగా తాము కాదని సమాధానమిచ్చారు. మోసపోయానని తెలుసుకున్న సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ నాగలక్ష్మి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎసిబి అంటూ వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దు

ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: చాట్రాయి మండలంలో "ఎసిబి అధికారుల పేరిట కొంతమంది నకిలీలు ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వి.సుబ్బరాజు స్పందించారు. ఇటువంటి నకిలీల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఎసిబి అధికారులు ఆ విధంగా ఎప్పుడూ ఫోన్ చేయరన్నారు. ఎసిబి అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అటువంటి సమాచారాన్ని ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ (1064) లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సుబ్బరాజు చెప్పారు.

## కుమామోటో మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025లో లక్ష్య సేన్ ప్రిక్వార్టర్ ఫైనల్స్ లో ప్రత్యర్థిని చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన జాసన్ టెహ్‌ను వరుస గేమ్‌లలో ఓడించాడు. పాన్‌లోని కుమామోటో నగరంలో గురువారం జరిగిన కుమామోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. అతను సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాస్న్ టెహ్‌ను కేవలం 39 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-11 తేడాతో ఓడించి, బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో వరుసగా రెండో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆట మధ్యలో విరామం రాకముందే స్కోర్లు 10-10తో సమంగా ఉండటంతో మ్యాచ్ చాలా దగ్గరగా ప్రారంభమైంది, కానీ తర్వాత లక్ష్య తదుపరి 14 పాయింట్లలో 11 పాయింట్లను గెలుచుకుని ఆటను తన ఖాతాలో వేసుకున్నాడు. రెండవ గేమ్‌లో భారత షట్లర్ ప్రారంభం నుండే తన దూకుడు ఆటతో ర్యాలీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభించాడు. మరియు హాఫ్ టైం ముగిసే సమయానికి 11-4తో భారీ ఆధిక్యాన్ని సాధించాడు. ఈ నెల 14న జరిగే చివరి 8వ రౌండ్‌లో అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూతో తలపడతాడు.

## న్యూజిలాండ్‌దే టి20 సిరీస్

### వెస్టిండీస్ 3-1 తేడాతో చిత్తు




**న్యూఢిల్లీ:** ఐదు టి20 సిరీస్‌లో వెస్టిండీస్ పై న్యూజిలాండ్ పై చేయి సాధించింది. డునెడిన్ వేదికగా చివరి ఐదో టి20 మ్యాచ్ గురువారం జరిగింది. ఇందులో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీతో 1-3 తేడాతో న్యూజిలాండ్ సిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 18.4 ఓవర్లలో 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అద్భుతంగా రాణించిన న్యూజిలాండ్ దుమ్ము లేపింది. కేవలం 15.4 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి 141 పరుగులకు ఆలౌట్ అయింది. జేకబ్ డఫీ 4 వికెట్లు తీసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. మరో పేసర్ జిమ్మి నీషమ్ 2, జేమిసన్, బ్రేస్‌వెల్, సోధి, సాంట్నర్ తలో వికెట్ తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో రొమారియో షెపర్డ్ (36) బ్యాట్ ఝుళిపించలేకపోయి ఉంటే విండీస్ ఈ మాత్రం స్కోర్ కూడా చేయలేకపోయేది. వీరితో పాటు జేసన్ హోల్డర్ (20), రోవ్‌మన్ పావెల్ (11), షాయ్ హోప్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆడుతూపాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (45), డెవాన్ కాన్వే (47 నాటౌట్) రాణించడంతో 15.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. కివిస్ గెలుపులో రచిన్ రవీంద్ర (2), చాప్‌మన్ 21 నాటౌట్) కూడా తలో చేయి వేశారు. షెపర్డ్, స్ప్రింగర్‌కు తలో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో విండిత్ తొలి మ్యాచ్‌లో గెలవగా, న్యూజిలాండ్ 2, 3, 5 టీ20లు గెలిచింది. వర్షం కారణంగా నాలుగో టీ20 రద్దయింది.

ఆట





# దక్షిణాఫ్రికాతో నేడే కీలక సమరం

### అమీ తుమీకి సిద్ధం.. రూట్ మార్చిన టీమిండియా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. కోల్‌కతా వేదికగా ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నద్ధమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. అయితే తొలి మ్యాచ్‌కు ర్యాంక్ టర్నర్ వద్దని టీమిండియా మేనేజ్‌మెంట్ కోరినట్లు తెలుస్తోంది. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్‌అయ్యింది. భారత టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే సొంత గడ్డపై క్లీన్‌స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈమూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా ర్యాంక్ టర్నర్ పిచ్‌లపై ఆడలేకమూల్యం చెల్లించుకుంది. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌చేరే అవకాశాలను దెబ్బతిన్నాయి. గతంలో స్పిన్‌తోనే టీమిండియా విజయాలు సాధించేది. కానీ గత రెండేళ్లుగా భారతబ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతున్నారు. న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయం నేపథ్యంలో టీమిండియా రూటు మార్చింది. పేస్‌తో పాటు కాస్త స్పిన్, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై ఆడాలనుకుంటుంది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్‌కుసమతూకమైన పిచ్‌ను సిద్ధంచేశారు. సాధారణంగా ఈడెన్ గార్డెన్స్‌లో ఆరంభంలో పిచ్ పేసర్లకు సహకరిస్తోంది. ఆ తర్వాత బ్యాటర్లకు అనుకూలంగా మారుతుంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ స్పిన్నర్లు ప్రభావం చూపిస్తారు. స్పిన్‌పిచ్‌లు సిద్ధం చేసినా తమకే అడ్వాంటేజ్‌గా మారుతుందని సౌతాఫ్రికా భావిస్తోంది. ఇటీవలే పాకిస్థాన్ పర్యటనలో ఆజట్టు 1-1తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసుకుంది. ఆ జట్టు స్పిన్ విభాగం బలంగా ఉంది. ఈ క్రమంలోనే సమతూకమైన పిచ్‌లను సిద్ధం చేసింది. ఇక భారత్ జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయిసుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ ఉండే ఛాన్స్ ఉంది.

## చైనా ఓపెన్‌లో.. అనహత్ ఓటమి



**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ స్క్వాష్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్‌లో మహిళల జాతీయ ఛాంపియన్ భారత్ యువ క్రీడాకారిణి అనాహత్ సింగ్ ఓటమిపాలైంది. ఈజిప్ట్ ఎనిమిదో సీడ్, ప్రపంచ 15వ ర్యాంకర్ సనా ఇబ్రహీం చేతిలో 11-5, 6-11, 4-11, 7-11 తేడాతో పరాజయం చెంది. సిడ్నీలో గురువారం జరిగిన బోండి ఓపెన్ పిఎస్ఎ ఛాలెంజర్ ఈవెంట్‌లో, టాప్ సీడ్ రతికా సుతంథిర సీలన్ మొదటి రౌండ్‌లో ఆరాధన కస్తూరిరాజును 11-8, 11-3, 11-5తో, క్వార్టర్ ఫైనల్స్‌లో అనంతనా ప్రసెర్టాటనకుల్ (థాయిలాండ్)ను 11-7, 11-3, 11-3తో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు జరిగిన ఈవెంట్‌లో అనాహత్ విజయంతో శుభారంభం చేయగా, స్వదేశీయులైన వేలవన్ సెంథిల్‌కుమార్, అభయ్ సింగ్ పురుషుల ప్రారంభ రౌండ్‌లో ఓడిపోయారు. ప్రపంచ ర్యాంక్‌లో 38వ స్థానంలో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్ రౌండ్ ఆఫ్32లో ఈజిప్ట్‌కు చెందిన మెన్నా హమీద్‌ను 11-6, 11-8, 11-3 తేడాతో ఓడించింది. అభయ్ ఫ్రెంచ్ ప్రపంచ 17వ ర్యాంక్ బాప్టిస్ట్ మసోట్టి చేతిలో 11-8, 11-7, 11-4 తేడాతో ఓడిపోగా, సెంథిల్‌కుమార్ ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ఈజిప్షియన్ మొహమ్మద్ అబౌల్‌ఘర్ చేతిలో 8-11, 12-14, 6-11 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, అనహత్ కెనడియన్ ఓపెన్‌లో బాగా రాణించి, ఈ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

### ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో

# ఛాంపియన్‌గా సురేఖ

### మూడు టైటిళ్లతో తొలి ఆర్చర్‌గా రికార్డు

### దీపి-అభిషేక్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణం



**న్యూఢిల్లీ:** భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే దీపిశిఖ-అభిషేక్ వర్మ ద్వయం మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణంతో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఇక జ్యోతి ఈ ఈవెంట్‌లో మూడు వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఆర్చర్‌గా ఆమె నిలిచింది. ఇప్పటికే 2015, 2021లో రెండుసార్లు టైటిళ్లను దక్కించుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో గురువారం జరిగిన భారత మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఫైనల్లో జ్యోతి ప్రితికా ప్రదీప్‌ను 147-145 తేడాతో ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది 2015 మరియు 2021లో విజయాల తర్వాత ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతికి ఇది మూడవ వ్యక్తిగత స్వర్ణం. అంతకుముందు ఆమె చైనీస్ తైపీకి చెందిన సియు చెన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.నఇక ఉదయం సెషన్‌లో, భారత కాంపౌండ్ ఆర్చర్లు కూడా తమ మహిళల, మిక్స్‌డ్ టీమ్ టైటిళ్లను నిలబెట్టుకున్నారు. దీపిశిఖ, ప్రితికా ప్రదీప్, జ్యోతి త్రయం మహిళల జట్టు బంగారు పతకంతో రోజును ప్రారంభించి, దక్షిణ కొరియాను 236-234 తేడాతో ఓడించి తమ 2023 కిరీటాన్ని నిలుపుకుంది. ఆ తర్వాత దీపిశిఖ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. దీపి అభిషేక్ వర్మతో కలిసి బంగ్లాదేశ్‌పై 153-150 తేడాతో విజయం సాధించి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణాన్ని సాధించింది. అయితే పురుషుల జట్టు ఫైనల్‌లో కజకిస్తాన్ చేతిలో 229-230 తేడాతో ఓడిపోయి, ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణ పతకం సాధించకపోవడంతో భారతదేశం హ్యాట్రిక్ పూర్తి చేయలేకపోయింది.

# ఒక్కరోజులోనే రూ.2290 పెరిగిన బంగారం!

### కిలో వెండి రూ.1.73 లక్షలు!



**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికాలో షట్‌డౌన్‌కు తెరపడటం, ఫండ్‌రేట్లు తగ్గుతున్న క్రమంలో డాలరుతో రూపాయి క్షీణత వంటివి బంగారం రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. గురువారం బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల 24 కేరట్ల బంగారం 1,27,800కు చేరింది. 2290 రూపాయలు పెరిగినట్లు కనిపిస్తోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం 2100 పెరిగి 1,17,150కి చేరుకుంటే 18 క్యారెట్ల బంగారం 1720 రూపాయలు పెరిగి 95,850కి చేరింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లలో అయితే ఔన్స్ బంగారం ధరలు 4200 నుంచి 4210కి చేరింది. రానున్న కాలంలో 4800కి సైతం పెరిగే అవకాశం ఉందని బులియన్ ట్రేడర్లు చెపుతున్నారు. బంగారం తరహాలోనే వెండి ధరలు కూడా రికార్డుస్థాయికి చేరాయి. గురువారం వెండిధరలు కిలో ఒక్కింటికి పదివేలు పెరిగి 1.72 లక్షలకు చేరుకుంది. పదిగ్రాముల వెండిధరలు వెయ్యిరూపాయలు పెరిగి 17,200కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.73 లక్షలుగా కొనసాగింది. ఇప్పటికే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4150 డాలర్లుక్రాస్ అయిందని, అలాగే వెండి కూడా ఔన్స్ ఒక్కింటికి 52 డాలర్లను క్రాస్‌చేసినట్లు నిపుణులు చెపుతున్నారు. గడచిన మూడురోజులుగా వెండి మార్కెట్‌లో ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దక్షిణాదిమార్కెట్‌లోనే 1.73 లక్షలకు చేరింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 88.68


**న్యూఢిల్లీ,నవంబరు 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరు పైసలు క్షీణించి రూ.88.68గా నిలిచాయి. ఫండ్ మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రాచేసుకోవడం వల్ల క్షీణత మరింతపెరిగిందని నిపుణుల అంచనా. అలాగే స్థానిక దిగుమతిదారులు, చమురు కంపెనీలు, ఎగుమతి దారులకు ఎక్కువ డాలర్లు అవసరం పడటం చెల్లింపులు డాలర్లలోనే చేయడంతో అమెరికా కరెన్సీ శక్తివంతం అయింది. విదేశీ ట్రేడర్ల అంచనాలప్రకారం ముడిచమురుధరలు తగ్గడంతో దిగుమతులు పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయాల్సి వచ్చిందని చెపుతున్నారు. అలాగే భారత్ అమెరికాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా రూపాయి క్షీణతపై ప్రభావం చూపిస్తున్నాయి. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజి కౌంటర్లలో రూపాయి డాలరుకు 88.66గా నడిచింది. ఇంట్రాడేలో 88.63వరకూ వెళ్లి ఒకదశలో 88.73 రూపాయలకు పడిపోయింది. చివరకు ట్రేడింగ్ ముగిసేనాటికి 88.68 రూపాయలుగా కనిపించింది. ముందు రోజు రూపాయి 12 పౌసలు క్షీణించి 88.62గా కొనసాగినసంగతి తెలిసిందే. రానున్న కాలంలో రూపాయి 88.40 నుంచి 89వరకూ కొనసాగవచ్చని షేర్‌ఖాన్ మిరాయ్ అసెట్ పరిశోధకులు అనూజ్‌చైదరి తెలిపారు. ఇక బ్రెంట్ ముడిచమురు కూడా 0.29శాతం క్షీణించి 99.20 రూపాయలుగా ఉంది. 43 రోజుల షట్‌డౌన్‌కు తెరపడటంతో కొంతమేర ముడిచమురుధరలు పెరిగాయి. అదే ఫ్యూచర్‌ట్రేడింగ్‌లో బ్యారెల్‌కు 62.58 డాలర్లుగా నమోదయింది.

## ఎగుమతిదారుల కోసం 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజి!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికా సుంకాల భారం పడుతున్న ఎగుమతి దారులను ఆదుకునేందుకుగాను భారత్ 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజిని కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న వాణిజ్య ఆంక్షలు, ఒప్పందం కొలిక్కి రాకపోవడం వంటి వాటితో అమెరికా ఎగుమతులపై ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఎలాంటి సెక్యూరిటీ లేని రుణాలను 2.3 బిలియన్ డాలర్లవరకూ కేటాయించాల నిర్ణయించింది. అదనంగా మరో మూడు బిలియన్ డాలర్లు ఆరేళ్ల పాటు ఎగుమతిదారులకు అందిస్తుంది. వారికి ఆర్థికసాయం, ఎగుమతులు క్రమబద్ధీకరించడం, లాజిస్టిక్ నెట్‌వర్క్ పటిష్టం చేయడానికి ఈ నిధులు ఉపయోగించుకుంటాయి.

భారత్ ఎగుమతులు లక్షకోట్ల డాలర్ల లక్ష్యానికి అనుగుణంగానే ఎగుమ తులను మరింతగా ప్రోత్సహించేందుకు ఈచర్యలు చేపట్టింది. సుంకాలు విధించిన తర్వాత భారత్‌నుంచి అమెరికాకు ఎగుమ తులు 12శాతం తగ్గిపోయాయి. టెక్స్ టైల్స్, తోళ్లు,పాదరక్షలు, జెమ్స్ జ్యూయె లరీ వంటివి మరింతగా ఒత్తిడికి లోనయ్యాయి. ఈ దశాబ్దం చివరినాటికి లక్ష కోట్ల డాలర్ల ఎగుమతులుచేయాలన్న లక్ష్యం భారత్ వాణిజ్యశాఖపై ఉంది.



## ఎంట్రీ లెవెల్‌ప్లాన్‌ను నిలిపివేసిన ఎయిర్‌టెల్!

**ముంబయి, నవంబరు 13:** దేశీయంగా రెండో అతిపెద్ద టెల్కో ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ టారిఫ్ ప్లాన్లలో మార్పులు చేసింది. సంస్థ రూ.189ప్లాను పూర్తిగా నిలిపివేసి షాక్ ఇచ్చింది. ఈప్లాన్ స్థానంలో రూ.199 విలువైన కొత్త ప్లాన్‌ని ఎంట్రీ లెవల్ ఆఫర్‌గా ప్రకటించింది. ఈ ప్యాక్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యంతో పాటు ఎస్ఎంఎస్ బెనిఫిట్స్ కూడా లభిస్తాయి. మునుపటి రూ.189 ప్లాన్ 21 రోజుల వ్యాలిడిటీతో అందించేంది. అందులో వన్ జీబీ మొబైల్‌డేటా, 300 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ కాల్స్ సౌకర్యం ఉండేది. ఇక కొత్త రూ.199 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.ఈ ప్లాన్ ప్రధానంగా తక్కువగా ఇంటర్‌నెట్ ఉపయోగించే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది.

ఇందులో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాలింగ్ సౌకర్యం, మొత్తం 2 జీబీ మొబైల్ డేటా అందివ్వనున్నది. డేటా లిమిట్ పూర్తయిన తర్వాత ప్రతీ ఎంబీకి రూ.0.5 చొప్పున అదనంగా ఛార్జ్‌వర్తిస్తుంది. ఆతర్వాత అందుబాటులో ఉన్న ప్లాన్ ధర రూ.219. ఇటీవలి కాలంలో టెలికాం రంగంలో ధరల పెరుగుదల నేపథ్యంలో ఎయిర్‌టెల్ ఈ మార్పులను తీసుకువచ్చింది.

# లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు!

### మెటల్, రియాల్టీ, ఫార్మాల షేర్ల ర్యాలీ



**ముంబయి, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ సూచీలు గురువారం సానుకూల ధోరణుల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతానికి దిగిరావడం ట్రేడర్లకు కలిసొచ్చింది. అమెరికా భారత్‌ల మధ్య ట్రేడ్‌డీల్ కొలిక్కి వచ్చేస్తోందన్న వార్తలు ఇందుకు దోహదం చేసాయి. అలాగే బీహార్‌పై ఎన్డీయే ఎగ్జిట్‌పోల్స్ కూడా కొంతమార్కెట్లకు ఊతం ఇచ్చాయి. నిఫ్టీ 25,850 మార్కువద్ద సెటిల్ అయింది. మెటల్ రియాల్టీ,ఫార్మా షేర్లు మద్దతిస్తే పిఎస్‌యు బ్యాంకు, మీడియా, ఐటిరంగాలషేర్లు క్షీణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 12.16పాయింట్లుపెరిగి 84,478.67 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50సూచీ 3.35 పాయింట్లు పెరిగి 25,870.15 పాయింట్లవద్ద స్థిరపడినట్లు గణాంకాలు చెపుతున్నాయి. నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.51 శాతం,నిఫ్టీ 1.151 శాతం చొప్పున పెరిగామి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.30శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1844 కంపెనీల షేర్లు లాభాల్లో ర్యాలీతీస్తే 2382 షేర్లు క్షీణించాయి. 154 కంపెనీల షేర్లుస్థిరంగాఉన్నాయి. నిఫ్టీలో మెటల్‌సూచీ లాభపడింది. హిందూస్థాన్ జింక్ 2.8శాతం, హిందాల్కో 2.26శాం, వేదాంత 1.77శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 1.61 శాతం, వెల్‌స్పన్ కార్ప్ 1,.6శాతం, జిందాల్ స్టీల్ 0.79శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 0.67శాతం సెయిల్ 0.56శాతం, జెఎస్‌డబ్ల్యుస్టీల్ 0.3శాతం, ఎన్ఎండిసి 0.3శాతం చొప్పున పెరిగాయి. ఇక పోగా ల్లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ 3.37శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.7శాతం, టాటా స్టీల్ 0.97శాతం దిగువన ముగిసాయి. యూరోపియన్ స్టాక్స్ లాభాల్లోనే ముగిసాయి. ఆసియా మార్కెట్లు కూడా ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో భారీ లాభాలతో కదలాడాయి. వాల్‌స్ట్రీట్‌లో డౌజోన్స్ పారిశ్రామిక సగటు రికార్డుస్థాయికి చేరింది. ఎస్అండ్‌పి 500 కూడా నిలకడగా ముగిస్తే నాస్‌డాక్ కాంపోజిట్ 0.26శాతం క్షీణించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps